ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
శనివారం 04, నవంబర్ 2023 16 పేజీలు




## ఎన్నికల విధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- ఎలక్షన్ ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ అజయ్ లాల్ చంద్ సోనేజీ

16వ పేజీలో...



# నామినేషన్ల ప్రక్రియ షురూ

### తొలిరోజు నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల

ఖమ్మం,నవంబర్ 3, ప్రభాతవార్త : నవంబర్ 30న జరగనున్న ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన తొలిరోజే జిల్లాలో ఐదు నామినేషన్లు దాఖలు అయ్యాయి. వీటిలో ఖమ్మం అసెంబ్లీ నుంచి మూడో నామినేషన్లు, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండు నామినేషన్లు దాఖలు కాగా, పాలేరు, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల నుంచి తొలి రోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అందరి కంటే ముందుగా తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి ఆదర్శ్ సురభికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఊహించని విధంగా తొలి సెట్‌ను ఆయన దాఖలు చేయడం విశేషం. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నామినేషన్లు దాఖలు చేసిన వారిలో.. తుమ్మల నాగేశ్వరరావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, కొంకిమల్ల సాయికుమార్, ఇండిపెండెంట్, కాటేపల్లి శైలజ.... పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం.. పసుపు లేటి శ్రీనివాసరావే, ఆమ్ ఆద్మీ పార్టీ, బుడగజంగం సాయిలు ఇండిపెండెంట్.. వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల నుంచి ఒక నామినేషన్ కూడా దాఖలు కాలేదు.

16వ పేజీలో...



8వ పేజీలో...

## నిన్ను ప్రజలు ఇంటికి పంపిస్తే మళ్లీ పొర్లు దండాలు పెడుతున్నావు

-వొద్దని వెళ్ళగొట్టినా బుద్ధి రాలేదు

-ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

తుమ్మలను ఖమ్మం, పాలేరు ప్రజలు వొద్దు అని ఇంటికి పంపించినా ఇంకా ఏ మొహం పెట్టుకుని మళ్ళీ ప్రజలకు పొర్లు దండాలు పెడుతూ తిరుగుతున్నారో అర్థం కాట్లేదని ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ధ్వజమెత్తారు. ఖమ్మం నగరంలో 24, 27వ డివిజన్‌లలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న మీరు ప్రజలకు ఏం చేశారని, ఒకవేళ చేసి ఉంటే ప్రజలు ఎందుకు మిమ్మలని తిరస్కరించారు అని ప్రశ్నించారు. ఇక్కడ మీరు చేసింది ఏమి లేదని, కేవలం అధికారంను అనుభవించి ప్రజలను బూతు పురాణంలో భయభ్రాంతులకు చెయ్యడం తప్ప ఎం చేయలేదు అన్నారు.

## ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన కలెక్టర్



కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త:

శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్‌ను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక ఆల విడుదల చేశారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో ఎన్నికల నోటిపికేషన్ విడుదలపై ఎస్పీ డాక్టర్ వినీత్‌తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లు వేసేందుకు ఐదు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు సమయం కేటాయించినట్లు చెప్పారు. 5వ తేదీ ప్రభుత్వ సెలవు కావడంతో నామినేషన్లు వేసేందుకు అవకాశం లేదని అన్నారు.

16వ పేజీలో...

సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్

10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ

విలేఖరుల సమావేశంలో కలెక్టర్ ప్రియాంక ఆల

## ఎన్నికల్లో మాయమాటలు చెప్పే వారిని తిప్పికొట్టండి



-విలేఖరుల సమావేశంలో ఎంపీలు వద్దిరాజు, నామా



16వ పేజీలో...

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల భవనం ఏర్పాటు

- ప్రతినిధుల విన్నపానికి సానుకూలత
- కలెక్టర్ చొరవతో మరమ్మతులు
- భవనాన్ని ప్రారంభించిన కలెక్టర్ గౌతమ్

## భార్యను హతమార్చిన భర్త

మణుగూరు క్రైమ్, ప్రభాతవార్త, నవంబర్03: భార్యను భర్త గొడ్డలితో నరికి చంపిన సంఘటన శుక్రవారం మణుగూరు మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు మండల సమితిసింగారం గ్రామానికి చెందిన గడ్డి కొప్పుల రాములు, అతని భార్య మంగ తాయారు(60) వీరి ఇరువురు మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి వీరి ఇద్దరి మధ్య గొడవ జరగడంతో అగ్రహంతో రాములు శుక్రవారం ఉదయం తన భార్య మంగతాయారును గొడ్డలితో మెడ భాగంపై నరకడంతో అక్కడికక్కడే మృతి చెందింది. తన భార్యను హత్య చేసానని నిందితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. పక్కనే నివాసం ఉంటున్న కొడుకు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# కాంట్రాక్టు కార్మికుల సమస్యల్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా

**- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**



**కొత్తగూడెం, నవంబర్ 3 – ప్రభాతవార్త:**
సింగరేని కాంట్రాక్టు కార్మికుల సమస్యలన్నింటినీ సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. సింగరేణి కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ సీఈఆర్ క్లబ్ ఆవరణలో జరిగిన కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మనసున్న మంచి ముఖ్యమంత్రి తప్పక న్యాయం చేరస్తారని, బీఆర్ఎస్, కేసీఆర్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. అన్ని వర్గాల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న కేసీఆర్‌కు అందరూ మద్దతు ఇవ్వాలని అన్నారు. 120 ఏండ్ల సుధీర్ఘ చరిత్ర ఉన్న సింగరేణి సంస్థ తీవ్ర నష్టాల్లో ఉండగా కేసీఆర్ లాభాల బాట పట్టించడాన్ని గుర్తు చేశారు. ప్రతీ ఏటా బోనస్ కూడా పెద్ద మొత్తంలో ఇస్తున్నారని, కార్మిక కుటుంబాలకు మరింత అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో రాసూరి శంకర్, యాకయ్య, రజాక్, మోరె భాస్కర్, భూక్యా చందూ నాయక్, లగడపాటి రమేష్, అనుదీప్, రాజేందర్, సాగర్‌లు పాల్గొన్నారు.

# రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు

-జిల్లా ఎన్నికల అధికారి ఎం సతీష్ గురుమూర్తి

-కలెక్టర్ ఆర్ వి కర్ణన్

దేవరకొండ ప్రభాతవార్త:



నామినేషన్ల ప్రక్రియ కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంల్లో పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఎం సతీష్ గురుమూర్తి, జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం దేవరకొండ అసెంబ్లీ రిజర్నింగ్ అధికారి కార్యాలయాన్ని వారు సందర్శించి మాట్లాడారు నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు పరిశీలించాలన్నారు. ఎన్నికల నిబంధనాల ప్రకారం రిటర్నింగ్ అధికారి పాటించాల్సిన నియమ నిబంధనలు, హెల్ప్ డెస్క్, ఆన్లైన్ నామినేషన్ల స్వీకరణ తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారి శ్రీరాములుతో మాట్లాడి, వివిధ జాగ్రత్తలు తెలియజేశారు. నామినేషన్ వేసేందుకు వచ్చిన అభ్యర్థులుచ, ప్రతిపాదకులు ఇతరుల కోసం తాగునీరు, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్లను స్వీకరించాలని సూచించారు. అభ్యర్థులకు వచ్చే సందేహాలకు ఎలాంటి పొరపాట్లు లేకుండా నామినేషన్లు సమర్పించేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం వివిధ దస్త్రాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు చేసిన నేతిపై అట్రాసిటి కేసు పెట్టాలి

**నార్కట్‌పల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త**
నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేతి విద్యాసాగర్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య. శుక్రవారం టీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కమిటి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోకపోతే దళితులుగా ఈ నియోజకవర్గంలో నేతి విద్యాసాగర్‌ని ఎక్కడ కూడా తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ సిరిపంగి స్వామి, చింత సుధాకర్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు అల్లె పరమేశ్, ఎస్ఎస్ఎల్ ఉపాధ్యాక్షులు చింత సైదులు, మార్కెట్ మాజీ డైరెక్టర్ మేడి శంకర్, మేడి శంకర్ , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 'పవన్' అన్న లారీలు.. రైట్‌రైట్



**-పట్టించుకోని అధికారులు**



**కొత్తగూడెం, నవంబర్ 3 – ప్రభాతవార్త:**
పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఉండేందుకు రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు మాత్రమే భారీ వాహనాలను పట్టణంలో అనుమతిస్తారు. ఆ తర్వాత భారీ వాహనాలను పట్టణంలోకి అనుమతించరు. దీంతో భారీ వాహనాలు అన్ని పోస్టాఫీస్ సెంటర్ నుంచి యూ టర్న్ తీసుకొని హేమచంద్రాపురం, కారుకొండ మీదుగా ఇల్లెందు ప్రధాన రహదారి నుంచి క్రాస్‌రోడ్ మీదుగా పాల్వంచ, భద్రాచలం వెళ్తుంటాయి. కానీ శుక్రవారం రాత్రి 8 గంటలకే ఆశ్చర్యకరమైన సంఘటన ఒకటి చోటు చేసుకుంది. పోస్టాఫీస్ సెంటర్ వద్ద లారీని అధికారులు ఆపగా సదరు డ్రైవర్ 'ఇది పవన్ అన్న లారీ' అంటూ ఆపకుండానే వెళ్లిపోయాడు. దీంతో సదరు సిబ్బంది కూడా చేసేదేమీ లేక రైట్ రైట్ అనేశారు. ఇది చూసిన వారంతా ఏంటి ఈ టైంలో లారీ ప్రధాన రోడ్డుపై తిరుగుతోందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

# ఐకెపి కేంద్రం తనిఖీ చేసిన డిఆర్‌డిఓ

కట్టంగూర్, నవంబర్ 3, ప్రభాతవార్త



మండలంలోని అయిటిపాములలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం డిఆర్‌డిఓ కాళిందిని సందర్శించి తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా కొనుగోలు కేంద్రంలో రికార్డులను పరిశీలించి, ధాన్యం తరలింపు, మిల్లింగ్ విధానాన్ని పరిశీలించారు. అనంతరం కొనుగోలు కేంద్రంలోని సిబ్బందికి పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఓ కాళిందిని, డిఎస్ఓ వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. 17శాతం తేమ ఉండే విధంగా చూడాలని, ధాన ్యం కల్లాలయందు ఆరబెట్టి శుభ్రపర్చిన ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా వర్షపు సూచనలు ఉన్న నేపథ్యంలో రైతులంతా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి ఆర్ఐ రాచకొండ జ్యోతి, ఎపిఓ చౌగోని వినోద, విఓఎలు పాల్గొన్నారు.

# పిహెచ్‌సిలో అన్నిరకాలు చికిత్సలు అందించాలి





**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు విధిగా అన్ని రకాల చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ కోరారు. శుక్రవారం నాడు కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలకు, అదేవిధంగా చిన్నారుల ఎదుగుదల కోసం పౌష్టికాహారము అంగన్వాడీల ద్వారా అందించాలని ఆయన తెలిపారు. చిన్నపిల్లల ఎదుగుదల లో సమస్యలు ఉంటే సిడిపిఓలు ఆ చిన్నారులను సంబంధిత పిహెచ్సి డాక్టర్ల వద్దకు తీసుకువెళ్లి వైద్య చికిత్స అందేలా చూడాలన్నారు. డాక్టర్లు కూడా పిహెచ్‌ఎసిల వారిగా చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. హెచ్ఐవి పేషెంట్లకు విధిగా ఎక్సరే, స్ప్యూటమ్ చేయా లన్నారు. టీబి టెస్టులు ఇంకా పెంచాలన్నారు. డెంగ్యూ కేసుల విషయంపై డాక్టర్లను ప్రశ్నించగా కొన్ని ప్రాంతాలలో జ్వరాలు తగ్గుముఖం పట్టాయి అన్నారు. అయినా కూడా డెంగ్యూ, ఫీవర్ టెస్టులను కొనసాగించాలని ఆయన ఆదేశించారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్ రిపోర్టులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళా చికిత్సలను మండలాల వారీగా సమీక్షిస్తూ శాలిగౌరారం పీహెచ్సీ కేంద్రాన్ని డిఎం అండ్ హెచ్ఓ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ తనిఖీ చేయాలన్నారు. డెలివరీలు కొన్ని ప్రాంతాలలో ప్రోగ్రెస్ ఉన్న, మిగతా ప్రాంతాలలో పురోగతి కనిపించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ ను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు గర్భిణీ స్త్రీలు చికిత్స కోసం వచ్చినట్లయితే వారికి విధిగా అంగన్వాడీల ద్వారా భోజన సదుపాయం కల్పించాలన్నారు. డెంగ్యూ కిట్లు, డయాగ్నస్టిక్స్ సెంటర్ కు అవసరమైన వనరుల గురించి అడిగి తెలుసుకున్నారు. సాధా రణ ఎన్నికలలో భాగంగా కోవిడ్ పేషెంట్లకు పోస్టల్ బ్యాలెట్స్ సౌకర్యం ఉందన్నారు. కాబట్టి ఎవరైనా కోవిడ్ పేషెంట్లు ఉంటే వారి వివరాలను ఆయా నియోజక వర్గ ఆర్.ఓ.లకు తెలియ జేయాలన్నారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ కొండలరావు, జిల్లా కేంద్ర ఆసు పత్రి సూపరింటెండెంట్ లచ్చు, డిసిహెచ్ఎస్ మాతృ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన మాజీ జెడ్పీటిసి పెద్దిటి

చౌటుప్పల్, నవంబర్ 3 ప్రభాతవార్త




బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, ఐటి శాఖా మంత్రి కెటి.రామారావు సమక్షంలో, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చౌటుప్పల్ మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా వేసి స్వాగతం పలికారు. ఆయనతో పాటు అల్లాపురం సర్పంచు కొలను శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీ బ్రోచర్ ఆవిష్కరణ



ఖమ్మం, నవంబర్3 (ప్రభాతవార్త)

తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల బ్రోచర్‌ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ కార్యాలయంలో శుక్రవారం ఆ సంఘం చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణా రావు, సభ్యులు ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ఇచ్చింది కనుక ఆమెకు గిఫ్ట్‌గా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఉద్యమకారులకు ప్రతి వ్యక్తికి 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. అలాగే ప్రభుత్వ పథకాల్లో భాగస్వామ్యం కల్పించడం, న నామినేటెడ్ పదవుల్లో 25 శాతం ఉద్యమకారులతో భర్తీ చేయడం వంటి అంశాలను కాంగ్రెస్‌పార్టీ ఉద్యమకారులకు హామీ ఇవ్వడంతో ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. డివిజన్ల వారీగా, నియోజకవర్గ, మండల, గ్రామ, బూత్ స్థాయిలో ఉద్యమకారులతో కమిటీ వేసుకొని విస్తృతంగా ప్రచారం నిర్వహించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రణాళిక ప్రకారం అవసరమైన సామగ్రితో ప్రజలవద్దకు వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం చేయాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో గ్యాస్ 500 రూపాయలకు , మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రైతు బంధు 15 వేల రూపాయలకు పెంచడం, పేద మహిళలకు నెలకు 2500 రూపాయలు ఆర్థిక సాయం, పెన్షన్ నాలుగు వేలకు పెంచడం వంటి పథకాలతో ప్రతి ఓటరును కలుసుకొని కాంగ్రెస్‌ను రాష్ట్రంలో గెలిపించి సోనియాగాంధీకి గిఫ్ట్‌గా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చాల పద్మాచారి, షేక్ మస్తాన్, కామ ప్రభాకర్ , నరసింహారావు, నాగుల మీరా, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే హరిప్రియ ఎన్నికల ప్రచారం



కామేపల్లి, నవంబర్ 3 (ప్రభాతవార్త)

కామేపల్లి మండలంలో ఎమ్మెల్యే, ఇల్లందు నియోకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ గండమాల చందు తెలిపారు. ఉదయం 7గంటలకు కొత్తలింగాల గ్రామం నుండి ఎన్నికల ప్రచారం కొనసాగుతుందని మండలంలోని ఎంపీపీ, వైస్ ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల బాధ్యులు గ్రామ శాఖల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు , కార్యకర్తలు ప్రచారంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. మండల పరిధిలోని కొత్త లింగాల, గోవింద్రాల, పొన్నెకల్లు, బర్లగూడెం, గరిడేపల్లి పంచాయితీలలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వెల్లడించారు.

## శ్రీపురం నుండి గార్లకు బయలు దేరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేట వెంకన్న





గార్ల, నవంబర్3 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని మర్రిగూడెం సమీపాన స్వయంభూగా వెలసిన శ్రీపురంలోని శ్రీనిలయం శ్రీవేట వెంకటేశ్వరస్వామి బ్రహోత్సవాలను వైభవంగా ముగించుకొని శ్రీదేవి, భూదేవి సమేత వేట వెంకన్న శుక్రవారం సాయంత్రం గార్లకు బయలుదేరారు. కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా వెలసిన శ్రీవేట వెంకటేశ్వర స్వామికి తిరుమల తిరుపతిలో ఏడుకొండల వేంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలు ముగిసిన అనంతరం మర్రిగూడెంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వర స్వామికి బ్రహ్మోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. బ్రహ్మోత్సవాలలో కళ్యాణం, తెప్పోత్సవం బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టాలు కాగా, భక్తులు రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చి దర్శించుకొని తిలకించి మొక్కులు చెల్లించుకొని ఆనందోత్సవాలతో తిరిగి బయలు దేరారు. శుక్రవారం శ్రీపురం శ్రీవేటవేంకటేశ్వర స్వామి ఆలయంలో పాండురంగారావు భక్తజనమండలి వారు స్వామివారికి విష్ణు సహస్ర నామ పారాయణ, స్వామివారి కీర్తనలు భక్తిపరవశంతో భజన చేశారు. కళ్యాణం, తెప్పోత్సవం, హనుమంత వాహన సేవ, గరుడవాహన సేవ, హంసవాహన సేవ, పార్వేట అశ్వవాహన సేవ, దోపోత్సవం, కోనేటిలో శ్రీసుదర్శన చక్రస్నానం, శ్రీపుష్పయాగం, పన్నెండు సేవలు ఘనంగా ముగించుకున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వరస్వామి పూలమాలలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో సన్నాయి మేళతాళాలు, అర్చకుల వేదమంత్రోత్సరణాలు, గోవిందా.. హరిగోవిందా.. వెంకటరమణ గోవిందా... అంటు భక్తుల నామస్మరణాలతో మర్రిగూడెం శ్రీపురం శ్రీనిలయం నుండి భక్తిగా సాగనంపారు. గార్ల మండల కేంద్రంలోని పురవీధులలో స్వాగతిస్తు ప్రతి ఇంటి నుండి స్వామి వారికి ప్రత్యేక హరతులు, కానుకలు సమర్పించగా, భక్తజన మండలి మహిళలు స్వామివారి పాటలతో కోళాటాలతో ప్రదర్శించుకుంటు స్థానిక ఆలయానికి చేరుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి నందనం కవిత, ఆలయకమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, సర్పంచ్‌లు అజ్మీర బన్సిలాల్, భూక్యబుజ్జి, ఉపాధ్యక్షులు బూడిదరాణి, ప్రధానకార్యదర్శి మాళోత్ రమేష్, కార్యవర్గసభ్యులు మేకల వెంకటేశ్వర్లు, మల్లం పరీక్షిత్ నరేందర్, ప్రముఖులు పుల్లఖండం రమేష్‌బాబు, భూక్యరాములు, టిటిడి ప్రచారమండలి సభ్యులు మాళోత్ రాములునాయక్, పర్చూరి కుటుంబరావు, అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, రమేష్‌స్వామి, మధుస్వామి, గోవిందుస్వామి, అమృతానందాస్వామి, భక్తులు, పుల్లఖండం కనకశేఖరం, శ్రీనివాస్‌గుప్తా, రాంబాబు, శ్రీనివాస్‌రావు, కోటవంశస్తులు కోట పాపారావు, పర్చూరి కనకలక్ష్మీ, పుల్లఖండం కవిత, వేమిశెట్టి కవిత, కరంలక్ష్మీ, తదితరులున్నారు.

## దొరల పాలనకు చరమగీతం పాడాలి

గార్ల, నవంబర్3 (ప్రభాతవార్త)

ఎన్నో లక్ష్యాలు, ఆశయాలతో ఎందరో ప్రాణత్యాగాల ఫలితంగా తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం దొరల నియంత పాలనతో అప్పుల తెలంగాణాగా మారిందని, ఇప్పటికైనా దొరల పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని భారతీయ జనతాపార్టీ ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థి ధరావత్ రవీంద్రనాయక్ అన్నారు. పార్టీ మండల అధ్యక్షులు జస్వంత్ ఠాకూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల పార్టీ కార్యాలయ ప్రారంభోత్స కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమని, బిజెపితోనే నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపుతామని స్పష్టం చేశారు. పదేళ్ళ కెసిఆర్ దొరల పాలనలో రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, రైతులు, అన్నివర్గాల ప్రజలకు సరియైన పథకాలు అమలు చేయక దిగాలుగా ఉన్నారని, రాష్ట్రంలో బిజెపి పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని బిజెపి పార్టిని ఆదరించి నియోజక వర్గంలో బిజెపిపార్టిని గెలుపించుక తీరాలని కోరారు. ఈకార్యక్రమంలో సోమసుందర్, బాలగాని గోపికృష్ణ, రావూక విమల్‌కుమార్‌జైన్, తోడేటి నాగరాజు, జంపాలశ్రీను, అజ్మీర రాము, నేలంనాగేంద్రబాబు, వెంగళి బుచ్చిబాబు, దేవా పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఉరి వేసుకొని ప్రేమ జంట ఆత్మహత్య

వైరా,నవంబర్03,(ప్రభాతవార్త):



వైరా రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలో చెట్టుకు ఉరి వేసుకొని ప్రేమ జంట ఆత్మహత్యకు పాల్పడ్డారు. ప్రేమికులు బోనకల్ మండలం రాపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలకు చెందిన వారిగా గుర్తించారు. బోనకల్ మండలం రాపల్లి గ్రామానికి చెందిన చింతల సుమంత్, బ్రాహ్మపల్లి గ్రామానికి చెందిన దారగాని ఐశ్వర్య ప్రేమించుకున్నారు. ఇద్దరూ కలిసి గత పది రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయారు. ఐశ్వర్య కనిపించడం లేదంటూ యువవతి తల్లిదండ్రులు బోనకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి యువతీ, యువకుల కోసం పోలీసులు గాలించినా వారి ఆచూకి లభించలేదు. బుధవారం సాయంత్రం వైరా రిజర్వాయర్ ఆనకట్ట వద్దకు బైక్‌పై వచ్చి పంట చేను ప్రక్కన ఉన్న వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఉదయం పంట పొలానికి వచ్చిన రైతు కాశయ్య చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ వారిని చూసి వైరా పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలాన్ని ఏసిపి రెహమాన్, ఎస్సై మేడా ప్రసాద్ పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతదేహాలను మధిర ఆసుపత్రికి పోస్టుమార్టంకు తరలించారు.

### బెల్టుషాప్ సీజ్

కొత్తగూడెం క్రైం, నవంబర్ 3 - (ప్రభాతవార్త):

స్థానిక బాబూక్యాంప్‌లో నిర్వహిస్తున్న పల్లపు రాజుకు చెందిన బెల్టు షాపును కొత్తగూడెం ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. అక్కడ ఉన్న మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. మొత్తం ఆరు క్వార్టర్లు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం బెల్టు షాపులు నిర్వహించవద్దని అన్నారు.

### 4వ వార్డులో కొత్తా ప్రచారం



వైరా,నవంబర్03,(ప్రభాతవార్త):

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు నందు పార్టీ సమన్వయ కమిటీ నాయకులు కొత్తా వెంకటేశ్వరరావు బిఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మేనిఫెస్టో ప్రకటించిన విధంగా అన్ని వర్గాల వారికి అందుతాయని కొత్తా వెంకటేశ్వరరావు తెలిపారు. బానోతు మదన్‌లాల్‌ను మహిళలు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెరుగు ప్రసాద్, వల్లెపు రాము, యంగ్రాతి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

### ఐకార్ పీహెచ్‌డీ పరీక్షలో సత్తా చాటిన మండల వాసి

పెన్‌పహాడ్, నవంబర్ 3, (ప్రభాతవార్త):

భారత వ్యవసాయ పరిశోధనా మండలి 2023 సంవత్సరానికి సంబంధించి పీహెచ్‌డి అడ్మిషన్ల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో పెన్‌పహాడ్ మండల విద్యార్థి సత్తా చాటాడు, మాచారం గ్రామానికి చెందిన చిత్రం అరుణ్‌తేజ్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ కేటగిరిలో మొదటి స్థానం సాధించి ముందు వరుసలో నిలువగా, జాతీయ స్థాయిలో 6వ ర్యాంకు సాధించి తన ప్రతిభ కనబరిచాడు. అరుణ్‌తేజ్ చిన్న వయసులోనే తల్లిదండ్రులు కుమారుడిని చదువులో ప్రోత్సహించి కష్టపడి చదివించాడు.

### శ్రీను గెలుపు కోసం పూజలు

ఆలేరు, నవంబర్ 3, (ప్రభాతవార్త):

కొలనుపాక గ్రామంలో బిజెపి అభ్యర్థి పడాల శ్రీనివాస్ గెలుపు కోసం, మండల అధ్యక్షులు దూసరి రాఘవేంద్ర సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి బాస్కర్‌గౌడ్, అంకం రాజు, అంకిరెడ్డి శ్రీనివాస్, తేరాల శంకర్, ములుగు రాజు, మాసాపేట రాజు, మిట్టపల్లి సతీష్, వాసం కిషోర్ గద్దం సందీప్, అంకం శ్రీనివాస్, చొప్పరి శేఖర్, చిరంజి నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమక్షంలో చేరికలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు శుక్రవారం భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భద్రాచలంలోని జరిగిన కార్యక్రమంలో దుమ్ముగూడెం మండలానికి చెందిన రామచంద్రునిపేట సర్పంచ్ కొర్స అశ్విని, ఉపసర్పంచ్ శేఖర్, నారాయణరావుపేట ఉపసర్పంచ్ కొమరం వెంకటేష్, కమలాపురం సర్పంచ్ కొమరం బాలరాజు, నారాయణరావు పేట వార్డు మెంబర్ కొమరం చిన్నబ్బి, గంగోలు వార్డు మెంబర్ కే.సురేష్, అన్నపూర్ణలతో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు పేద




ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు లంక శ్రీనివాసరావు, బుడగం శ్రీనివాస్, పలువురు దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిగా భద్రాద్రి వాసి

భద్రాచలం,ప్రభాతవార్త:



మండా వెంకటేశ్వరరావు వరంగల్ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా జడ్జిగా శుక్రవారం ఎన్నికయ్యారు. ఈయన ఖమ్మం మానేరు కాలేజీలో లా పూర్తి చేసి గోల్డ్ మెడల్ ఇన్ లా, టాపర్ ఆఫ్ ది యూనివర్సిటీగా నిలిచి భద్రాచలానికి వన్నె తెచ్చారు. ఆయన ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు నుండి అంచెలంచెలుగా ఎదిగారు. ఇది భద్రాచలం వాసులకు ఎంతో శుభ పరిణామం. తల్లిదండ్రులైన సత్యనారాయణ, నాగమణి దంపతులు చిన్ననాటి నుంచి చదివించి పెద్ద చేసి సమాజానికి ఏదైనా మంచి చేయాలని ఈ విధంగా తీర్చిదిద్దారని ఆయన తెలియజేశారు. జిల్లా జడ్జిగా ఎంపికైనందుకు గాను భద్రాచలం బార్ అసోసియేషన్ వారు హర్షం వ్యక్తం చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న నాటు సార పట్టివేత

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం ఎస్ఐ పొటు గణేష్ తన సిబ్బందితో కలిసి దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామ శివారులో శుక్రవారం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా నాటుసారను తరలిస్తున్న ఒక వ్యక్తిని, 8 లీటర్ల నాటు సారను స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌కి తరలించారు. వాహన తనిఖీలు నిర్వహింస్తుండగా ఒక వ్యక్తి మోటార్ సైకిల్ వస్తూ పోలీసులను చూసి కంగారు పడుతుండగా అతనిని ఆపి తనిఖీ చేయగా ఏటపాక మండలం గుండువారి గూడెం గ్రామానికి చెందిన మాలోతు రాం పతిగా గుర్తించారు. అతని వద్ద 8 లీటర్ల నాటు సారను స్వాధీన పరుచుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ రేటుకు నాటు సారను కొనుగోలు చేసి తెలంగాణలో అధిక రేటుకు సారను విక్రయిస్తున్నట్లు అతను తెలిపాడని పోలీసులు తెలిపారు. అతనితో పాటు ఒక ద్విచక్ర వాహనాన్ని, నాటుసారని దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌కు తరలించగా ఎస్ఐ కేశవ రావ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

**-మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు**

**చీమలమర్రి మురళీకృష్ణ**

చర్ల, ప్రభాతవార్త :

అవినీతికి తావులేకుండా సుస్థిర పాలన అందించాలంటే ఇందిరమ్మ రాజ్యస్థాపన కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చీమలమర్రి మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో చర్ల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ .. కేసిఆర్ మానస పుత్రిక అని చెప్పుకునే బీఆర్ఎస్ ప్రభుత్వం ఒరగబెట్టింది ఏమీ లేదని విమర్శించారు. డబుల్‌బెడ్‌రూం మండలంలో ఎన్ని వందల మందికి ఎన్ని వందల మందికి ఇచ్చారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కేసీఆర్, టీఆర్ఎస్ నాయకులు మండలంలో ఎంతమందికి రైతు రుణమాఫీ వర్తించిందో తెలపాలని డిమాండ్ చేశారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మండల సీనియర్ నాయకులు వీరభద్రం, దేవభక్తుని రామకృష్ణ, ఉప్పరిగూడెం సర్పంచ్ ఎలకం నరేంద్ర, చర్ల ఉపసర్పంచ్ సిరిపురపు శివలక్ష్మీనారాయణ, సుందరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన ఉండే సీపీఎంను గెలిపించండి

**-ప్రజా ఉద్యమాలు నిర్వహించే పార్టీ సీపీఎం**

**-సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజల సమస్యలపై ఉద్యమాలు చేపడుతూ ప్రజల పక్షాన నిలబడే సీపీఎం పార్టీ అభ్యర్థులను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామంలో సీపీఎం కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ మండల కమిటీ సమావేశం ఎలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పాల్గొని, మాట్లాడుతూ.. పోడు భూముల పోరాటంలో ఆదివాసీ రైతుల పక్షాన నిలబడి సీపీఎం పార్టీ కార్యకర్తలు, నాయకులు అనేక పర్యాయాలు జైలు జీవితాలు గడిపారని, కార్యకర్తలపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించినా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసిన ఘనత సీపీఎం పార్టీదే అని ఆయన గుర్తు చేశారు. సీపీఎం పార్టీ పోరాటం ఫలితంగానే ప్రభుత్వం దిగివచ్చి పోడు భూములకు పట్టాలు ఇచ్చిందని ఆయన తెలిపారు. భద్రాచలం నియోజకవర్గంలో 10 పర్యాయాలు ఎమ్మెల్యే ఎన్నికలు జరిగితే ఎనిమిది సార్లు ఎర్ర జెండా విజయకేతనం ఎగరవేసిందని, కుంజా బుజ్జి, సున్నం రాజయ్యలు అవినీతికి తావూ లేకుండా నియోజకవర్గ అభివృద్ధికి, కమ్యూనిస్టు సిద్ధాంతాలకి కట్టుబడి నీతి నిజాయితీలతో ప్రజలకు సేవలు అందించారని ఆయన గుర్తు చేశారు. తూనికాకు బోనస్‌ను కార్మికులకు ప్రభుత్వం చేత అందించడంలో సిపిఎం కీలకపాత్ర పోషించిందని ఆయన అన్నారు. శ్రామిక వర్గ ఉద్యమాలను నిర్వహించి కార్మికులకు అండదండగా నిలబడి కార్మిక హక్కుల సాధన కోసం పోరాటాలు నిర్వహించిన పార్టీ సీపీఎం అని ఆయన గుర్తు చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఎలమంచి రవికుమార్, భద్రాచలం నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య, మర్మం చంద్రయ్య, కొండపల్లి శ్రీధర్, బి.రమేష్, కొరస చిలకమ్మ, ఎలమంచి శీనుబాబు, బత్తుల వెంకటేశ్వర్లు, నిమ్మల మధు, మర్మం సమ్మక్క, వాగే ఖాదార్‌బాబు, సాయం వీరాజు, సరియం ప్రసాద్, మహ్మద్ బేగ్, గుడ్ల రాంమోహన్ రెడ్డి, సాయిరెడ్డి, సర్పంచులు పూనెం కనకదుర్గ, మీడియం జయ, తిరుపతి రావు, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.




## చర్ల మండలంలో బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలం శివలింగాపురం గ్రామంలో సీపీయం పార్టీకి చెందిన దాదాపు 100 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలోకి గురువారం చేరడం జరిగిందని నాయకులు తెలిపారు. వారికి పార్టీ నియోజకవర్గ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు, ప్రధాన కార్యదర్శి పోలిక లంకరాజు, చరలన సీనియర్ నాయకులు పరుచూరి ప్రేమ్‌చంద్, భద్రాచలం డివిజనన నాయకుడు మానె రామకృష్ణ, ఎంపీపీ కోదండరామయ్య, సత్యనారాయణపురం పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాసరాజు, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాస్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ కొరకాసు రాజా, చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, అధికార ప్రతినిధి ఇరస వడ్డ రాము, బీసీ సెల్ అధ్యక్షుడు దొడ్డి సూరిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తోటమల్ల వరప్రసాద్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కాపుల నాగరాజు, మహిళా అధ్యక్షురాలు తోటమల్ల వరప్రసాద్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కాపుల నాగరాజు, మహిళా అధ్యక్షురాలు పోలురి సుజాత, మాజీ ఎంపీపీ సోయం కృష్ణవేణి, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, పార్టీ సీనియర్ నాయకులు బండి వేణు, దొడ్డి తాతారావు, ఎస్సీ అజీజ్, సీతాపతిరాజు, గొర్ల రాజాబాబు, ఏనుటి జనార్ధన్, ఆలం ఈశ్వర్, తుర్రం రవి, తోటమళ్ళ రవి, బోళ్ళ వినోద్, తడికల బుల్లేబ్బాయి, రావుల కిషోర్, మేడబత్తిని గోవర్ధన్, కుప్పల నిరంజన్, అంబోజి సతీష్, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ పంజా రాజు, పాల్గొన్నారు.

## బీజేపీకి షాక్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

పినపాక నియోజకవర్గ బీజేపీ పార్టీకి షాక్ తగలింది. ఆ పార్టీ నేత ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏకైక ఎంపీటీసీగా పనిచేసిన యన్నం వెంకటేశ్వర నాయుడు రాజీనామా చేశారు. గత 9ఏళ్లకాలంగా కష్టకాలంలో పార్టీకోసం, పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి అసలు బూత్ సభ్యులు కూడా లేని స్థితి నుండి పార్టీను బలోపేతం కోసం కృషి చేసి, మోరంపల్లి బంజర్ లాంటి పంచాయితీను కైవసం చేసుకోవడంలో ముఖ్యపాత్ర పోషించిన నాలాంటి వారిని, గత 35 సంవత్సరాలుగా పార్టీను నమ్ముకున్న జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సీతారాం నాయక్‌ను విస్మరించడం ఎంటి అని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు పార్టీలో ప్రాథమిక సభ్యత్వం లేని వారిని తీసుకొని వచ్చి అభ్యర్థిగా ప్రకటిస్తే పార్టీను నమ్ముకున్న వారి పరిస్థితి ఎంటి అని ఆయన వాపోయారు. ఇప్పటికైనా పార్టీ ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేస్తూ ఆయన ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు.

## 10 న సిపిఎం మధిర లో నామినేషన్



*చింతకాని, నవంబర్ 3, (ప్రభాతవార్త) :*

నవంబర్ 10న మధిర అసెంబ్లీ నియోజకవర్గంలో సిపిఐ (ఎం) పార్టీ నామినేషన్ దాఖలు చేయనుందని పార్టీ మండల కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు పేర్కొన్నారు శుక్రవారం చింతకాని సిపిఐ (ఎం) పార్టీ మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హక్కుల కోసం పోరాడే ఎర్రజెండాను ఆదరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను మోసగించిన పార్టీలకు మళ్లీ ఓటు అడిగే అర్హత లేదన్నారు. ప్రజలకు అనేక హామీలు ఇచ్చి మోసగించినటువంటి బూర్జువా పార్టీలకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కుట్రలతో ఎంతో కాలం అధికారం చలాయించలేరని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడే ప్రజా గొంతుకకు ఓటు వేసి బూర్జువా పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఎర్రజెండా నీడలో రావాలని కోరారు. నవంబర్ 10న మధిర లో జరిగే నామినేషన్ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ, మండల కమిటీ సభ్యులువత్సవాయి జానకిరాములు, తోటకూరి వెంకట నరసయ్య ఆలస్యం రవి రాచబంటి రాము, కాటబత్తిని వీరబాబు, పంగా గోపయ్య, పులిల యజ్ఞనారాయణ, బల్లి చిన్న వీరయ్య, వాకా సీతారామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం కాపాడుకోవాలంటే కాంగ్రెస్ కు ఓటేయాల్సిందే



*చింతకాని,నవంబర్ 3, (ప్రభాతవార్త) :*

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ఆ పార్టీ మండల ప్రెసిడెంట్ అంబటి వెంకటేశ్వర తెలిపారు మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల స్కీం కార్డులను ఇంటింటికీ తిరిగి శుక్రవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగి పోయారని అన్నారు ఇకనైనా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నటువంటి టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ కార్డులను ప్రజలందరికీ తెలిసేలా ప్రచారం చేయాలని ఆయన కోరారు ఒక్కసారి అవకాశం ఇవ్వండి కాంగ్రెస్ పార్టీని గెలిపించండి రాష్ట్రాన్ని సుభిక్షంగా తీర్చి దిద్దుతామని బలమైన సంకల్పాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఆలస్యం బసవయ్య మంగపతి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

*చింతకాని,నవంబర్ 3, (ప్రభాతవార్త) :*



విశ్వరూప మహాసభ లను విజయవంతం చేయాలని కోరుతూ మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుండ్ల రాంబాబు తెలిపారు శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో కరపత్రాలతో ప్రచారం చేశారు సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఎన్నో సంవత్సరాల నుంచి పోరాటం చేయడం జరుగుతుందని, మన ప్రయత్నానికి చివరి దశలో ఉన్నామని దీనికి ముఖ్యఅతిథిగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ వస్తున్నారని ఆయన అన్నారు పల్లెల్లో ఉన్న ప్రతి మాదిగ బిడ్డ సభకు వచ్చిన్నారని ఆయన అన్నారు పల్లెల్లో ఉన్న ప్రతి మాదిగ బిడ్డ సభకు వచ్చి మన సత్తా ఏంటో చూపించాలని ఈ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రవీంద్ర, జాన్ రాజ్, రాజేష్, ఉపేందర్, మహేష్, రాకేష్ పాల్గొన్నారు.

## పినపాక బరిలో సీపీఐ: అయోధ్యాచారి



*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్03:*

పినపాక నియోజకవర్గ బరిలో సీపీఐ పోటీ చేస్తుందని, నియోజకవర్గం స్థాయి సమావేశంలో పార్టీ కౌన్సిల్‌వర్గం ఏకగ్రీవ తీర్మానం చేసిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు సీపీఐ కార్యాలయం జరిగిన పినపాక నియోజకవర్గ స్థాయి కౌన్సిల్ సభ్యులు, మండల కార్యవర్గ, జిల్లా సమితి సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక నియోజకవర్గంలో సీపీఐ పోటీల్లో ఉంటుందని తీర్మానం చేసి రాష్ట్ర పార్టీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గం, జిల్లా, మండల స్థాయి సీపీఐ నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, రేసు ఎల్లయ్య, వెంకటేశ్వరరావు, ఆర్. లక్ష్మీ నారాయణ, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, మువ్వ వెంకటేశ్వరరావు, అనంతనేని సురేష్, వాగబోయిన రమేష్, రాజు, సతీష్, కుటుంబరావు, అక్కి నర్సింహారావు, సీతారామిరెడ్డి, శ్రీను, పత్తిపాటి నాగేశ్వరరావు, మనోహరచారి, మంగీ వీరయ్య, ఎస్కీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రెడ్డి సంక్షేమసంఘం ఆర్థికసాయం



*అశ్వాపురం,నవంబర్03,ప్రభాతవార్త.*

ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతిచెందిన ఎద్ల సంతోష్‌రెడ్డి కుటుంబానికి శుక్రవారం రెడ్డి సంక్షేమసంఘం 40వేల రూపాయలు ఆర్థికసాయం అందజేసింది. మృతుడి తల్లిదండ్రులు వ్యవసాయకూలీలు కావడంతో వారిని ఓదార్చి ఆర్థికసాయం అందజేసినట్లు రెడ్డి సంక్షేమసంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి సర్పంచ్ మర్రి మల్లారెడ్డి తుక్కాని మధుసూదన్‌రెడ్డి ముస్కు శ్రీనివాసరెడ్డి కందాల వెంకటరెడ్డి పినికేసి సుధాకర్‌రెడ్డి సురకంటి ప్రభాకర్‌రెడ్డి ముస్కు వీరారెడ్డి రణబోతుల రాంరెడ్డి ఎద్ల ప్రతాపరెడ్డి కొల్లు చిన మల్లారెడ్డి పాటి ప్రకాష్‌రెడ్డి వెంగళ బిక్షంరెడ్డి పగడాల వెంకటరెడ్డి కొప్పుల శ్రీనివాసరెడ్డి పాటి వెంకటరెడ్డి కొల్లు నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు మాట ఇచ్చి తప్పిన కేసీఆర్: సంకినేని

*పెన్‌పహాడ్, నవంబర్ 3, ప్రభాతవార్త:*

తొమ్మిది సంవత్సరాల పాలనలో నిరుద్యోగులకు ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేశాడని బిజెపి పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం, నారాయణగూడెం, నాగులపాడు, దోసపహాడ్, అనాజిపురం, అనంతారం గ్రామాల్లో ప్రజా సంగ్రామ ప్రచార యాత్రలో మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబానికి నీల్లు నిధులు నియామకాలు అందాయని ఆరోపించారు. ఇటీవల ప్రకటించిన నోటిఫికేషన్ లు సరిగా నిర్వహించకుండా పేపర్ లీకేజితో నిరుద్యోగుల జీవితాలను బలి చేశారని అన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు, మిషన్ భగీరథ నీల్లు ఎవరికి అందాయో ప్రజలు ఆలోచించాలని తెలిపారు. సూర్యాపేట ఎమ్మెల్యే గా తనని గెలిపిస్తే సూర్యాపేట రైల్వే లైన్ తీసుకొస్తానని అన్నారు. బీఆర్ఎస్ అవినీతి పాలనకు చరమ గీతం పాడి పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోకల రాములు, ఉపాధ్యక్షులు కన్నెకంటి ఈశ్వరయ్య, ఇంచార్జి పోకల వెంకటేశ్వర్లు, నారాయణ వెంకట్‌రెడ్డి, చింతారెడ్డి భద్రారెడ్డి, పుల్లారెడ్డి, ట్రైరి కపిల్‌రెడ్డి, జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు బోర రమేష్‌యాదవ్, గజ్జల వెంకటరెడ్డి, తూముల సాయి, చెన్ను రమణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తాల్లపల్లి మధు, మండల మహిళా అధ్యక్షురాలు మామిడి సంధ్య, హరికృష్ణ, నన్నెపంగ మట్టయ్య, మీసాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.




## సిపిఎం నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం



*బోనకల్, నవంబర్ 03, ప్రభాతవార్త*

బోనకల్ మండలం జానకిపురం ఫంక్షన్‌హాల్‌లో సిపిఎం మధిర నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, పాలడుగు భాస్కర్, రాష్ట్ర క మిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, సిఐటియు జాతీయ కార్యదర్శి సాయిబాబు, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ ఈ నెల 30న జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం 17 నుంచి 24 స్థానాల్లో స్వతంత్ర్యంగా పోటీ చేస్తుందని, మధిర నియోజక వర్గ అభ్యర్థి పదో తేదీన నామినేషన్ వేస్తారని, ఈ నామినేషన్ కార్యక్రమానికి జన సమీకరణ చేయాలని సూచించారు. పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇక్కడకు హాజరైన వారందరూ పార్టీ నిర్మాణం కలిగిన నాయకులని, మన అభ్యర్థి గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని చెప్పారు. జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ బూర్జువా పార్టీల అభ్యర్థులు పంచే డబ్బు కంటే కమ్యూనిస్టు ఉద్యమాలు చాలా గొప్పవని, సిపిఎం కొనసాగించిన వివిధ ఉద్యమాల గురించి ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.

## ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది

### బోనకల్ గిరిజన కాలనీలో పలు కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక



*బోనకల్, నవంబర్ 03, ప్రభాతవార్త*

ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్ రాజు అన్నారు. శుక్రవారం బోనకల్ గిరిజన కాలనీకి చెందిన పలు కుటుంబాల వారు లింగాల కమల్‌రాజు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి కమల్‌రాజు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బోనకల్ గ్రామ గిరిజన కాలనీకి చెందిన యువకులు బిఆర్ఎస్ పార్టీలోకి రావడం చాలా సంతోషమని,పార్టీలోకి చేరుతున్న ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సారి మధిరలో గెలవబోయేది కేసిఆర్ బిఆర్ఎస్ పార్టీయేనని, రాబోయే రోజుల్లో మధిర అభివృద్ధి అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బానోతు కొండా, బిఆర్ఎస్ మండల చైర్మన్ చేబ్రోలు మల్లికార్జునరావు, బోనకల్ సహకార సంఘం అధ్యక్షులు చావా వెంకటేశ్వరరావు, మధిర ఎఎంసి బంధం శ్రీనివాసరావు, బిఆర్ఎస్ గ్రామ కార్యదర్శి తేళ్లూరి రమేష్, రైతు బంధు కన్వీనర్, మోర్ల నర్సింహారావు, పోటు వెంకటేశ్వర్లు, భూక్యా సైదులు, మురళీ, గుగులోత్ శ్రీను, భూక్యా శ్రీను, బానోతు రాజు, గోంగూర రమేష్, గంగుల పుల్లయ్య, మాజీ ఎంపిటిసి మందా హైమావతి, అంతోటి జమలమ్మ, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారిలో...బాదావత్ నాగేశ్వరరావు, భూక్యా కుమార్, తేజావత్ సక్రు, బాదావత్ సాంబ, బాదావత్ వెంకటకృష్ణ, బాదావత్ దుర్గ ప్రసాద్, గుగులోత్ శేఖర్, కోట మురళీ తదితరులు పాల్గొన్నారు.




## నామినేషన్‌లో రూ.పది వేలు నాణేలతో డిపాజిట్

కొత్తగూడెం, నవంబర్ 3 - ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో కొత్తగూడెం నియోజకవర్గం నామినేషన్ల తొలి రోజు ఆజాద్ అధికార సేన పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి ఇమంది ఉదయ్‌కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేసే సమయంలో డిపాజిట్‌గా చెల్లించే రూ.10 వేలను వినూత్నంగా వెయ్యి పదిరూపాయల నాణెలను రిటర్నింగ్ అధికారికి ఇచ్చారు.

## బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా రాఘవులు

చండ్రుగొండ, నవంబర్ 3 - ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ మండలశాఖ ప్రధాన కార్యదర్శిగా దామరచర్ల గ్రామానికి చెందిన సంగొండి రాఘవులును నియమించారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ నామా నాగేశ్వరరావు ప్రకటించారు.

## ఎంసీఎంసీ కమిటీ ఆమోదం తప్పనిసరిగా తీసుకోవాలి

### - సర్వీస్ ప్రొవైడర్లతో డీపీఆర్‌వో శ్రీనివాస్ సమావేశం

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 3 - ప్రభాతవార్త:



సర్వీస్ ప్రొవైడర్లు సెల్ కంపెనీలు బల్క్ ఎస్ఎంఎస్ కానీ ఐవీఆర్ఎస్ ద్వారా చేసే ఫోన్స్ ఫోన్ కాల్స్ కానీ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ముందస్తు ఎంసీఎంసీ కమిటీ ఆమోదం తీసుకోవాలని డీపీఆర్‌వో శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఐడీవోసీలోని డీపీఆర్‌వో కార్యాలయంలో సర్వీస్ కంపెనీ అధికారులతో బల్క్ ఎస్ఎంఎస్‌లు, ఐవీఆర్ఎస్ ద్వారా ఫోన్ కాల్స్ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ముందస్తు అనుమతి లేకుండా బల్క్ ఎస్ఎంఎస్‌లు కానీ ఐవీఆర్ఎస్ ద్వారా ఫోన్ కాల్స్ చేయడానికి కానీ అనుమతి లేదని, ముందస్తు అనుమతి తప్పనిసరి అని అన్నారు. సిటికేబుల్‌లో ప్రసారమయ్యే ప్రచార కార్యక్రమాలకు సంబంధించి ఎంసీఎంసీ కమిటీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ కార్యాలయం నుంచి నరేన్, సోషల్ మీడియా కమిటీ సభ్యులు దిలీప్, బీఎస్ఎన్ఎల్ ఎస్‌డీఈ సక్రు, సూపరింటెండెంట్ శివరాంజీ, జియో నుంచి బండి విజయభాస్కర్‌లు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం కేసీఆర్‌కు రెండు కళ్లులాంటివి

### - ఎంపీ నామా నాగేశ్వరరావు

చండ్రుగొండ, నవంబర్ 3 - ప్రభాతవార్త:



రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రెండు కళ్లులాంటివని ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని అయ్యన్నపాలెం నరగామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరాయన్నారు. ఓటు అడిగే హక్కు మనకే ఉందని కార్యకర్తలతో చెప్పారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం రావడాన్ని ఎవరు ఆపలేరన్నారు. అనంతరం గ్రామ కమిటీలతో సమావేశమైన నామా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎన్నికల ప్రచార విషయంలో గ్రామ కమిటీలకు ఆయన దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ పార్టీ ఇంచార్జి ఉప్పల వెంకటరమణ మాట్లాడారు.

- బీఆర్ఎస్‌లో చేరిన వైస్ ఎంపీపీ

మండల పరిషత్ వైస్ ఎంపీపీ నరుకుళ్ల సత్యనారాయణ తిరిగి ఎంపీ నామా నాగేశ్వరరావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇటీవల ఆయన మాజీ ఎంపీ పొంగులేటి నాయకత్వంలో కాంగ్రెస్‌లో చేరిన విషయం విధితమే. ఆయనతోపాటు దామరచర్ల సర్పంచ్ ఇరప లక్ష్మీపతి, ఎంపీటీసీ సంగొండి వెంకటకుమారి, నరుకుళ్ల అప్పాజీ, పోట్రు నర్సింహారావులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, దార వెంకటేశ్వరరావు, రైతు సమన్వయసమితి జిల్లా సమన్వయ కర్త రావు జోగేశ్వరరావు, గాదె లింగయ్య, ఎస్‌డీ రసూల్, ఎంపీటీసీ లంకా విజయలక్ష్మీ, నల్లమోతు వెంకటనారాయణ, సూరా వెంకటేశ్వర్లు, భూపతి రమేష్, రామరాజులు పాల్గొన్నారు.

## తొలిరోజు మూడు నామినేషన్లు

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 3 - ప్రభాతవార్త:



శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శుక్రవారం నుంచి ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ జరగనుంది. ఇందులో భాగంగా తొలిరోజు జిల్లా వ్యాప్తంగా కేవలం మూడు నామినేషన్లు మాత్రమే దాఖలైనట్లు కలెక్టర్ తెలిపారు. పినపాక, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాలకు తొలిరోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని అన్నారు. ఇల్లెందు నియోజకవర్గంలో పోలెబోయిన రవి (స్వతంత్ర అభ్యర్థి), కొత్తగూడెం నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థులు గుండపనేని సతీష్, ఇమంది ఉదయ్‌కుమార్‌లు నామినేషన్లు దాఖలు చేశారు.

## సీఎం సభాస్థలిని పరిశీలించిన ఎంపీలు

కొత్తగూడెం, నవంబర్ 3 - ప్రభాతవార్త:



ఈ నెల 5వ తేదీన కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ జరగనుంది. ఈ సభలో బీఆర్ఎస్ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగిస్తారు. పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో జరిగే ఈ సభ నిర్వహణ, ఏర్పాట్లను శుక్రవారం మద్యాహ్నంలు ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, పినపాక, అశ్వారావుపేట నియోజకవర్గాల ఎన్నికల ఇంచార్జిలు కోనేరు సత్యనారాయణ, ఉప్పల వెంకటరమణలతో కలిసి పరిశీలించారు. ఏర్పాట్లలో నిమగ్నమైన వారికి ఎంపీలు రవిచంద్ర, నాగేశ్వరరావులు పలు సూచనలు చేశారు. సలహాలు ఇచ్చారు.



## సంతకం పెట్టకుండా బ్యాంకు మేనేజర్ ఇబ్బందులు

### -సంతకం పెట్టడంలేదని గిరిజన మహిళల ఆవేదన

ములకలపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త :



స్టేట్‌బ్యాంకులో రుణాల కోసం ములకలపల్లి గ్రామీణ వికాసబ్యాంకులో అప్పులేనట్లుగా సంతకం కోసం వెళ్లిన గిరిజన మహిళలకు ఆ బ్యాంకు మేనేజర్ సంతకం పెట్టకుండా వారం రోజులుగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని గిరిజన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పూసుకుంటకు చెందిన గిరిజన మహిళలు భూక్యా బద్రి, భూక్యా సక్కా, భూక్యా లక్ష్మి, బానోతు అంకిలు మాట్లాడుతూ రుణం కోసం పూసుగూడెం స్టేట్‌బ్యాంకులో దరఖాస్తు చేసుకోగా మిగిలిన బ్యాంకుల్లో అప్పులేనట్లు నో డ్యూ సర్టిఫికెట్ తీసుకురావాలని చెప్పడంతో ఆ మహిళలు గ్రామీణ వికాస్ బ్యాంకు వద్దకు వెళ్లి మేనేజర్‌ను సంతకం పెట్టాలని అడగ్గా వారం రోజులుగా సంతకం చేయకుండా తిప్పడంతో పాటు ఇబ్బందులు పెడుతున్నాడని, ఏవేవో సాకులు చెబుతూ ఎక్కువ మాట్లాడితే కాగితాలు చింపేస్తా అంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. సిపార్సులు చేసిన వారికి మాత్రమే పనులు జరుగుతున్నాయని, మహిళల పట్ల మర్యాదలేకుండా ఉన్న ఈ మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని ఆ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.

## మద్యం బాటిళ్లు స్వాధీనం

ములకలపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త :



అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహించే బెల్టుషాపుపై ఎస్సై సాయి కిషోర్‌రెడ్డి శుక్రవారం దాడులు నిర్వహించి మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని పాత గంగారం పంచాయతీ పాలవాగులో కిరాణా షాప్ నిర్వహిస్తున్న కోండ్రు వెంకటేష్ అక్రమంగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో దాడులు చేయగా రూ.4500 విలువైన 25 క్వార్టర్ల మద్యం సీసాలు, ఐదు బీర్లు ఉన్నట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

# కొత్తతరం నాయకులను ఎన్నుకోవాలి

- యువతరం చేతుల్లోనే దేశ భవిష్యత్తు

- బీఎస్పీ అసెంబ్లీ అభ్యర్థి యెర్రా కామేష్

కొత్తగూడెం, నవంబర్ 3 - (ప్రభాతవార్త):

మూస ధోరణిలో ఎన్నికల్లో ఎప్పుడు ఒకే వ్యక్తిని ఎన్నుకోవడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని బీఎస్పీ కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. శుక్రవారం మన కొత్తగూడెం - మన కామేష్ కార్యక్రమంలో భాగంగా ఆయన కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16,17,18 వార్డుల్లో ప్రచారం చేశారు. వార్డుల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. కొత్తతరం నాయకులను ఎన్నుకోవడం ద్వారా యువరక్తాన్ని చట్టసభలకు పంపించిన వారవుతారని అన్నారు. దేశ భవిష్యత్తు, యువతరం చేతుల్లోనే ఉందని, వారికి ఒక అవకాశం ఇవ్వాలని సూచించారు. కొత్తగూడెం భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని యువతరానికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే అది బీఎస్పీ ద్వారానే సాధ్యమని అన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, శివాలయం అధ్యక్షుడు మల్లోత్ర రాజు బీఎస్పీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాలోత్ వీరు నాయక్, తాటిపల్లి శ్రవణ్, శెట్టి రాంబాబు, శారద, పద్మ తదితరులు పాల్గొన్నారు.





## గ్రామాల్లో నాటుసారాయి దాడులు

- ఇద్దరు అరెస్టు

చంద్రుగొండ, నవంబర్ 3 - (ప్రభాతవార్త):



ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ కొత్తగూడెం పరిధిలోని చంద్రుగొండ మండలంలో ఎక్సైజ్ దాడులు నిర్వహించారు. దుబ్బతండా, టేకులపాడు, వెంకట్యాతండా, టేకులబంజర, వెంగళరావు కాలనీ, సుంకర బంజర, చంద్రుగొండ గ్రామాల్లో నాటుసారాయి దాడులు నిర్వహించగా ఈ దాడుల్లో రెండు కేసులు, ఇద్దరు మహిళలను పట్టుకున్నారు. 8 లీటర్ల నాటుసారాయి, 400 లీటర్ల బెల్లంఊట పట్టుబడ్డాయి. వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి నాటుసారాయిని స్వాధీనపర్చుకొని బెల్లం ఊటను పట్టుబడ్డాయి. వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి నాటుసారాయిని స్వాధీన పర్చుకొని బెల్లంఊటను పూర్తిగా ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీఐ జయశ్రీ తెలిపారు. ఎస్సై సాయికుమార్, సిబ్బంది ముత్తయ్య, రామారావు, మౌనిక ఉన్నారు.

## సీఎం సభ సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపులు: డీఎస్పీ రెహమాన్

కొత్తగూడెం క్రైం, నవంబర్ 3 - (ప్రభాతవార్త):

ఈ నెల 5వ తేదీన కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో జరగనున్న ముఖ్యమంత్రి ప్రజా ఆశీర్వాద సభ సందర్భంగా భద్రత కారణాల దృష్ట్యా 4 గంటల పాటు ట్రాఫిక్ ఆంక్షలు, ట్రాఫిక్ మళ్లింపులను విధించడం జరుగుతుందని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు భద్రత కారణాల దృష్ట్యా కొత్తగూడెం పట్టణంలోని ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరుగుతుందని, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. భద్రాచలం నుంచి ఖమ్మం వైపు వెళ్లే వాహనాలకు కొత్తగూడెం పట్టణంలోకి మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అనుమతి లేదని, భద్రాచలం నుంచి పాల్వంచ మీదుగా టేకులపల్లి, ఇల్లెందు నుంచి ఖమ్మం వెళ్లాలని, భద్రాచలం నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలు పాల్వంచ నుంచి దమ్మపేట రోడ్ మాదారం అన్నపురెడ్డిపల్లి, ఎర్రగుంట, విజయవాడ రోడ్‌కు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ విస్తృత ప్రచారం

- ప్రభుత్వ పథకాలను వివరిస్తూ అభ్యర్థన

జూలూరుపాడు, నవంబర్ 3 - (ప్రభాతవార్త):

జూలూరుపాడు మండలంలో శుక్రవారం వైరా నియోజకవర్గ టీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వినోభానగర్, నూరారం, రామకృష్ణాపురం, నల్లబండబోడు, గుండెపుడి, ముద్దులగూడెం, శంభునిగూడెం, గాంధీనగర్, గంగారం తండా తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పథకాలను వివరిస్తూ ప్రజలకు కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. మీలో ఒకడిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. మీ అందరి ఆశీర్వాదంతో కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి సీఎంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, ఎంపీపీ లావుడ్యా సోనీ, జెడ్పీటీసీ కళావతి, ఎల్లంకి సత్యనారాయణ, మూడ్ చిట్టిబాబు, దుద్దుకూరి నాగేశ్వరరావు, చావా వెంకట రామారావు, వీరభద్రం, మంగమూడి నాగేశ్వరరావు, ఎంపీటీసీ పెండ్యాల రాజశేఖర్‌లు పాల్గొన్నారు.



## ఏ రాజకీయ పార్టీ కూడా దివ్యాంగులకు న్యాయం చేయట్లేదు

- స్వతంత్ర అభ్యర్థిగా తొలి నామినేషన్ దాఖలు చేసిన సతీష్

కొత్తగూడెం, నవంబర్ 3 - (ప్రభాతవార్త):



2023 శాసనసభ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ఉన్నత చదువులు చదివిన దివ్యాంగుడు సతీష్ గుండపనేని తన మొదటి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి శిరీషకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వతంత్రం వచ్చినప్పటి నుంచి రాజకీయ పార్టీలు పెన్షన్లు, బిచ్చగా చూపి దివ్యాంగుల ఓట్లను దండుకొని వారిని మోసం చేస్తూనే ఉనానయని, దీంతో రాజకీయ పార్టీలు మారుతున్నాయి కానీ దివ్యాంగుల జీవితాలు మారడం లేదని అన్నారు. వైకల్యం శరీరానికి ఉన్న పర్వాలేదు కానీ మనస్సుకు ఉండకూడదని అన్నారు. కొత్తగూడెం ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు.

## అధికదిగుబడినిస్తున్న గంగాకావేరి సీడ్స్



లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 3 - (ప్రభాతవార్త):

మండల కేంద్రంలో పత్తిపంట ప్రదర్శన క్షేత్రం గంగాకావేరి సీడ్స్ వారి ఆధ్వర్యంలో జీకే సూపర్ బోల్ ప్లస్ పత్తి పంటపై శుక్రవారం ఉదయం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కంపెనీ ఏరియా మేనేజర్ మధుకృష్ణ మాట్లాడుతూ... జీకే సూపర్‌బోల్ ప్లస్ చెట్టు నిండా 70 నుంచి 80 కాయలతో కాయ సైజు లావుగా ఉండి దగ్గరి దగ్గరి కాపు ఉండి పత్తి తీయడం చాలా సులభంగా ఉండటం ద్వారా రైతులు చాలా ఆనందం వ్యక్తం చేశారని అన్నారు. ఇతర రకాలతో పోలిస్తే అధిక దిగుబడి ఉంటుందని అన్నారు. గట్టుమల్ల గ్రామానికి చెందిన రైతు బండ వెంకటేశ్వర్లు పత్తి చేనులో నిర్వహించిన ప్రదర్శన క్షేత్రానికి కొత్తగూడెం, పాల్వంచ మండలాల రైతులు 210 మంది పాల్గొన్నారు. ఈ క్షేత్ర ప్రదర్శనలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్ అవని ఏజెన్సీస్ నవీన్, డీలర్లు నగేష్, వెంకటేశ్వర్లు, రమణారెడినడ, నాగరాజు, రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## సీఎం సభకు అధిక సంఖ్యలో మహిళలు తరలి రావాలి

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 3 - (ప్రభాతవార్త):



ఈ నెల 5వ తేదీ ఆదివారం నాడు ప్రకాశం స్టేడియంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు లక్ష్మీదేవిపల్లి మండలం నుంచి ప్రజలతో పాటు మహిళలు అధిక సంఖ్యలో అన్ని గ్రామాల నుంచి తరలి రావాలని ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్‌కాలనీ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ పిలుపునిచ్చారు. ఉదయం 11 గంటలకల్లా అందరూ ర్యాలీగా బయల్దేరి రావాలని అన్నారు. సీఎం ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు.

## సీపీఐ గెలుపుకోసం బూత్ కమిటీలు శ్రమించాలి

పాల్వంచ, నవంబర్ 3 - (ప్రభాతవార్త):




సీపీఐ గెలుపు కోసం బూత్ కమిటీలు సభ్యులు అనునిత్యం శ్రమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పిలుపు నిచ్చారు. శుక్రవారం పాల్వంచలోని చంద్ర రాజేశ్వరరావు భవన్ సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో సీపీఐకు జనాదరణకు కొదువ లేదని, అనునిత్యం ప్రజల పక్షాన వారి గొంతుకను వినిపిస్తున్న ఫలితంగానే కొత్తగూడెం నియోజకవరనగ ప్రజలు సీపీఐని బలపరుస్తున్నారని, ప్రజా పోరాటాలే ఎర్రజెండాను గెలిపిస్తాయని అన్నారు. మాయమాటలతో మభ్యపెట్టే కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ నెల 8వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నందున పెద్ద ఎత్తున ర్యాలీలు, నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల విశ్వనాథం, పూర్ణచందర్‌రావు, సాయిబాబు, బండి నాగేశ్వరరావు, గుండాల నాగరాజు, అన్నారపు వెంకటేశ్వర్లు, గుత్తుల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# నిన్ను ప్రజలు ఇంటికి పంపిస్తే మళ్లీ పొర్లు దండాలు పెడుతూ తిరుగుతున్నావు

**-వొద్దని వెళ్ళగొట్టినా బుద్ధి రాలేదు**

**-ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

నిన్ను ఖమ్మం, పాలేరు ప్రజలు వొద్దు అని ఇంటికి పంపించినా ఇంకా ఏ మొహం పెట్టుకుని మళ్ళీ ప్రజలకు పొర్లు దండాలు పెడుతూ తిరుగుతున్నారో అర్ధం కాట్లేదని ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ధ్వజమెత్తారు. ఖమ్మం నగరంలో 24, 27వ డివిజన్‌లలో ఎర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఖమ్మం నగరం 24వ డివిజన్ శాంతి నగర్ నందు మాజీ గవర్నమెంట్ ఉద్యోగి నరసింహారావు, వారి కుమార్తె నిరోషా ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. ఖమ్మం నగరం 27వ డివిజన్ రత్న గార్డెన్స్ నందు ఆర్యవైశ్య చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం నాయకులు మిట్టపల్లి రవి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని, మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థిని ఇప్పటికే ప్రజలు ఛీ అన్నా మళ్ళీ ఇంకా ఏ మొహం పెట్టుకుని ఇక్కడ ప్రజలకు పొర్లుడు దండాలు పెడుతూ తిరుగుతున్నారో అర్ధం కావడం లేదన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న మీరు ప్రజలకు ఏం చేశారని, ఒకవేళ చేసి ఉంటే ప్రజలు ఎందుకు మిమ్మలని తిరస్కరించారు అని ప్రశ్నించారు. ఇక్కడ మీరు చేసింది ఏమి లేదని, కేవలం అధికారంను అనుభవించి ప్రజలను బూతు పురాణంలో భయబ్రాంతులకు చెయ్యడం తప్ప ఎం చేయలేదు అన్నారు. సత్తుపల్లిలో గెలిచి మంత్రిగా ఉన్నప్పుడు సత్తుపల్లికి చేశారని, పాలేరులో గెలిచి మంత్రిగా ఉన్నపుడు పాలేరుకి చేశారని, ఖమ్మంకు ఏం చేశావని, ఏమి చేయలేదని, మొండి చెయ్యి ఇచ్చావని విమర్శించారు. 40 ఏళ్ల అనుభవం అని చెప్పుకుంటూ ఒక్క అవకాశం ఇవ్వండి అని పొర్లు దండాలు పెట్టడం చూస్తే అధికార దహం తప్ప ఏమి కనిపించడం లేదన్నారు. నీకు రాజకీయంగా ఎలాంటి అవకాశం లేకున్నా జిల్లాలో ఇతర మంచి అవకాశం ఇచ్చి జిల్లాలో ఏక చక్రాధిపత్యం ఇస్తే నువ్వేం చేశావని, మమ్మల్ని తొక్కినవ్, జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులందరినీ ఓడించినవ్, పార్టీకి వెన్ను పోటు పొడిచి పోయావని, ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ ఛైర్మన్ కురాకుల నాగభూషణం, భద్రాద్రి బ్యాంక్ ఛైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శి చిన్ని కృష్ణరావు, మెంతుల శ్రీశైలం, వేములపల్లి వెంకన్న, కార్పొరేటర్ మగ్బూల్, ఎన్నికల సమన్వయ కర్త సభ్యులు పల్లా రాజశేఖర్, పారా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## బేగ్‌ను పావుగా వాడుకుని రాజకీయ హత్య చేసిన ఘనుడు తుమ్మల

**-ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పువ్వాడ**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగరం 53వ డివిజన్ బుడెన్ బేగ్ కుమారుడు డాక్టర్ నియాజ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్‌పీ క్యాంప్‌లోని వారి నివాసంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని, మాట్లాడుతూ.. బేగ్‌ను పావుగా వాడుకుని రాజకీయ హత్య చేసిన ఘనుడు తుమ్మల అని, బేగ్ రాజకీయ జీవితం చిద్ర్యం చేసిన గోముఖ వ్యాగ్రం తుమ్మల అని, తుమ్మల స్వార్ధం కోసం ఎంతో మంది రాజకీయ గొంతుకోసిన వ్యక్తి తుమ్మల అని, రాజకీయంలో తను ఎదుగుతే చాలు అన్నా స్వార్ధం తప్ప వేరే ఏ అవకాశం ఇకొకరికి ఇవ్వలేదని, గడచిన 9 ఏళ్లలో ఇక్కడ నేను చేసిన అభివృద్ధిని కూడా అతనే చేసినట్టు చెప్పుకునే వ్యక్తి ఇక్కడ ఉండటం విచారకరమని, కేవలం రాజకీయం కోసమే ఇదంతా చేస్తున్నాడు తప్ప ప్రజలపై ప్రేమతో కాదు అని ఇప్పటికైనా ప్రజలు అర్ధం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య నాగరాజు, డీసీసీబీ ఛైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ మగ్బూల్, జహీర్ అలీ, మాజీ గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ ఖమర్, షౌకత్ అలీ, తాజ్ ఉద్దీన్, బిచ్చాల తిరుమలరావు, మద్దినేని వెంకటరమణ, డొకుపర్తి సుబ్బరావు, జగ్గారావు, సలీం, చంద్రకని శ్రీనివాస్, రవి, మురళీ, వీరబాబు, లక్ష్మణ, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల కేంద్రం వద్ద పటిష్ట భారీ బందోబస్తు



**-మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు**

**పినపాకలో తొలిరోజు నామినేషన్లు నిల్**

**-నామినేషన్ల ప్రక్రియ పరిశీలించిన ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతిక్‌జైన్**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్03:

ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో మణుగూరులో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు పర్యవేక్షణలో మణుగూరు, ఏడూళ్లబయ్యారం, అశ్వాపురం సీఐలు, ఎస్సైల ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలిసి శుక్రవారం నామినేషన్ల సందర్భంగా భారీ బందోబస్తు నిర్వహించారు. మణుగూరు అంబేద్కర్ సెంటర్ నుంచి జడ్పీ కో-ఎడ్యుకేషన్ హైస్కూల్ సమీపం వైపు వెళ్లే ప్రధాన రహదారిపై భారీ భద్రత ఏర్పాట్లు చేసుకున్నారు. పినపాక నియోజకవర్గం నామినేషన్ల కేంద్రం మణుగూరు తహసీల్ధార్ కార్యాలయం వద్ద ప్రత్యేకంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎన్నికలు పూర్తి అయ్యేవరకు పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేసినట్లు, ఈ నెల 10 వరకు మణుగూరు తహసీల్ధార్ ఆఫీసు నందు నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్నందున అంబేద్కర్ సెంటర్ నుంచి తహసీల్ధార్ ఆఫీస్ వరకు వన్‌వే చేయడం జరిగిందని వాహన దారులు గమనించాలని ఆయన తెలిపారు. పినపాక అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతిక్‌జైన్ నామినేషన్ల స్వీకరణకు మణుగూరు తహసీల్ధార్ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయగా మొదటి రోజు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు రాలేదు. తొలి రోజు నామినేషన్‌లు నిల్ కాగా శనివారం పోటీ చేసే అభ్యర్థులు కొందరు నామినేషన్లు వేయనున్నారు. ముఖ్యంగా నామినేషన్ల ప్రక్రియ ఏర్పాట్లును ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతిక్‌జైన్‌ను పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో రాఘవరెడ్డి, సీఐలు ఏ.రమాకాంత్, శివప్రసాద్, రవీందర్, ఎసైలు శ్రీను, రాజేష్, సురేష్ పాల్గొన్నారు.



## కేసీఆర్‌కు కృతజ్ఞత తెలుపుతూ ప్రజలు సభకు తరలిరావాలి

**-ఎన్నికల సమన్వయకర్త ఛైర్మన్ ఆర్‌జేసీ కృష్ణ**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా ఎన్నికల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ప్రెస్‌మీట్‌లో ఎన్నికల సమన్వయకర్త ఛైర్మన్ ఆర్‌జెసీ కృష్ణ, కమిటీ సభ్యులు పల్లా రాజశేఖర్, ఆకుల మూర్తి, డోకుపర్తి సుబ్బారావు, పులిపాటి ప్రసాద్, కృష్ణ చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్జేసీ కృష్ణ మాట్లాడుతూ.. ఈనెల 5వ తేదీన ఖమ్మంలో భారీ స్థాయిలో సభ ఉందని తెలిపారు. రెండు సార్లు అనుకున్న ఫలితాలు జిల్లాలో రాకపోయినా సీఎం కేసీఆర్ వేల కోట్ల నిధులను జిల్లాకు ఇచ్చారని, ఇన్ని వేల కోట్లు నిధులు ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతూ ప్రజలందరూ సభలో పాల్గొనాలని సూచించారు. పాలేరు, ఇల్లందు, సత్తుపల్లిలో ఊహించినదానికి కంటే పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారని, ఆయా సభ విజయవంతమైందని అన్నారు. హైదరాబాద్‌తో పోటీగా మంత్రి అజయ్‌కుమార్ ఖమ్మం నగరాన్ని అభివృద్ధి చేశారు. చేసిన అభివృద్ధి మీ కళ్ళ ఎదుటే ఉందని అన్నారు. ఖమ్మం నగర అభివృద్ధికి సహాయం, సహకారాన్ని అందించిన సీఎం కేసీఆర్ సభకు అందరూ తరలిరావాలని, సభ విజయవతం చేయాలని కోరారు.

## సంకల్ప సేవలు ప్రశంసనీయమైనవి

**-ఆర్టీసీ ఖమ్మం డిఎం శ్రీనివాసరావు**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తలసేమియా చిన్నారుల కోసం 14 ఏళ్ళకు పైగా నిరంతరాయంగా సేవలందిస్తున్న సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు ప్రశంసనీయమైనవని టీఎస్ ఆర్టీసీ ఖమ్మం డిపో మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారరం ఖమ్మంలోని రితన్య ఆసుపత్రిలో గల తలసేమియా డెకేర్ సెంటర్‌లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచిత మందులు పంపిణీ చేయడంతో పాటు రక్తపరీక్షలను చేశారు. ఈ సందర్భంగా డిఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సంస్థ చేస్తున్న సేవలను విన్నప్పుడు సంతోషంగా అనిపించిందని, వారి సేవలను దగ్గరగా చూస్తుంటే గొప్పగా కనిపిస్తున్నాయని కొనియాడారు. డాక్టర్ డి.నారాయణ మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ పి.శ్రీనివాస్, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి ప్రొద్దుటూరి రవిచందర్, సంస్థ సభ్యులు పి.అనిత, ఆరోగ్యమిత్ర శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఈనెల 5వ తేదీన ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానం నందు నిర్వహించనున్న కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభా ఏర్పాట్లను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయా ఏర్పాట్ల పనులను పరిశీలించారు. వేదిక, సీటింగ్, పార్కింగ్, సభకు వచ్చి వెళ్లే మార్గం, ప్రజలు కిక్కిరిసిపోకుండా ఉండేందుకు విశాలమైన మార్గం తదితర అంశాలను నిర్వాహకులకు సూచించారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, తోపులాటలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ కురాకుల నాగభూషణం, ఆర్‌జేసీ కృష్ణ, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, అమరగాని వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

# రెచ్చగొట్టి ఓట్లు దండుకొనే ప్రయత్నం సరైనది కాదు

- సమాజాన్ని విభజించే మనం జాగ్రత్తగా ఉండాలి
- మాటల తూటాలకు గుణపాఠం తప్పదు
- ఓటు వేయడం ప్రతిపౌరుడి కర్తవ్యం
- కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు



**ప్రభాతవార్త ఖమ్మం, నవంబర్ 3:**
ఎన్నికల హామీలలో రెచ్చగొట్టి ఓట్లు దండుకొనే ప్రయత్నం సరైనది కాదని ఖమ్మం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో నామినేష్ దాఖలు చేసిన అనంతరం మీడియా పాయింట్ వద్ద విలేఖర్లులతో మాట్లాడుతూ సమాజాన్ని విభజించే మాటల నుండి మనం జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. ఓటు వేయడం ప్రతి పౌరుడి కర్తవ్యమని దాన్ని తప్పకుండా వినియోగించుకోవడంలో మంచి చెడు బేరీజు వేసుకుని సమాజానికి ఉపయోగపడే వారిని ఎన్నుకోవాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆధునిక ఖమ్మం రూపశిల్పిగా ప్రజానీకం ఆకాంక్షల కోసం పనిచేస్తానని తన ముందున్న కర్తవ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నలబైఎళ్ల రాజకీయ జీవితంలో సమాజ అభివృద్ధి మీదనే దృష్టి పెట్టానన్నారు. నిరంకుశ అవినీతి అప్రజాస్వామిక పాలనకు వ్యతిరేకంగా ఖమ్మం నియోజకవర్గ ప్రజలు చారిత్రాత్మక తీర్పు నివ్వాలని పిలువునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీల పథకాలు అమలు చేయడంతో తెలంగాణ భవిష్యత్తుకు సార్ధకం చేకూరుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించడం ద్వారా సోనియాగాంధీ రుణం తీర్చుకున్నవారమవుతామని పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జునఖర్గే , అగ్రనేత రాహుల్‌గాంధీ ఆశీస్సులతో ఖమ్మం అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాధు రమేష్‌రెడ్డి , బాలసాని లక్ష్మీనారాయణ, మలిదు వెంకటేశ్వరుల, ఆకుల మూర్తి, రఘునాథపాలెం ఎంపిపి భూక్య గౌరి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం, పాలేరు ఎన్నికల వ్యయ పరిశీలకులుగా కునాల్ కుమార్

**ఖమ్మం,నవంబర్ 3, ప్రభాతవార్త ః**




ఎన్నికల వ్యయ పరిశీలకులు ( ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల ) కునాల్ కుమార్, ఐఆర్ఎస్‌కి పూల మొక్క ఇచ్చి, జిల్లాకు స్వాగతం పలికిన జిల్లా ఎన్నికల అధికారి. జిల్లా కలేక్టర్ వి.పి. గౌతమ్, ఉప జిల్లా ఎన్నికల అధికారి, డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి డి. మధుసూదన్ నాయక్ అదేవిధంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు ( వైరా, మధిర, సత్తుపల్లి నియోజక వర్గాల) రాజీవ్ కుమార్ సింగ్ ఐఆర్ఎస్ కి పూల మొక్క ఇచ్చి, స్వాగతం పలికారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఉప జిల్లా ఎన్నికల అధికారి, డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి డి. మధుసూదన్ నాయక్

## ఖమ్మం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన తుమ్మల

- రిటర్నింగ్ ఎన్నికల అధికారి ఎదుట నామపత్రాలు దాఖలు

**ప్రభాతవార్త ఖమ్మం, నవంబర్ 3 :**
తెలంగాణ సాదారణ అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని ఖమ్మం శాసనసభ నియోజకవర్గ జాతీయకాంగ్రెస్ అభ్యర్థిగా తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం తొలి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదర్శ సురభి ఎదుట నామ పత్రాలను సమర్పించారు తుమ్మల తన క్యాంపు కారాలయం నుంచి సాదాసీదాగా గట్టయ్య సెంటర్‌లోని మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని ముగ్గురే ముగ్గురు వెంటరాగా నామినేషన్ కార్యక్రమ తంతును




ముగించారు. ముహూర్తబలం మంచిగ ఉండటంతో ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా నామినేషన్ ఘట్టాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ రఘునాథపాలెం మండల అధ్యక్షురాలు భూక్యా గౌరి నగర కార్పొరేటర్లు కమర్తపు మురళి, మలీదు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కేరియర్ గైడెన్స్ పై యస్.బి.ఐ.టి.లో అవగాహన

**ఖమ్మం, నవంబర్ 3, ప్రభాతవార్త ః**



యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ప్రముఖ శిక్షణా సంస్థ టాస్క్ ఆద్వర్యంలో అవగాహన కర్యాక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాని టాస్క్ ప్రాజెక్ట్ మేనేజర్ బి.బాలు ప్రవరాఖ్య అతిధిగా హాజరై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో వృద్ధి చెందాలంటే అందమైన భాష ఉండాలని దీనికి భావం తోడైతే భవిష్యత్తు ఉంటుందన్నారు. దీనిలో బాగంగా పరిశ్రమలలో ఉద్యోగాల కోసం ఎల తయారుకావాలో, వారిలో ఉన్న వ్యాపార నైపుణ్యాలు, సామాజిక ఆవిష్కరణలు, ఉద్యోగ కల్పన,సమగ్ర జీవితాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకొని వృద్ధిలోకి రావాలని సూచించారు. తమ కళాశాల ఆద్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తూన్నామని తెలిపారు. దీనిని కొనసాగించేందుకు భవిష్యత్తులోను మరిన్ని కార్యక్రమాలు. నిర్వహిస్తామని పేర్కొన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి మాట్లాడుతూ సమాజంలో మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు యాజమాన్యం ఎల్లవేళలా సిద్దంగా ఉంటుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ప్లేస్మెంట్స్ లక్ష్యంగా తాము ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. దీనితో పాటు కళాశాలలో విద్యార్ధులలో వ్యక్తిత్వ నైపుణ్యం పెంపొందించేందుకు పలు రకాల కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా. జె.రవీంద్రబాబు, డా.యస్.శ్రీనివాసరావు, టి.పి.ఒ.లు తదితరులు పాల్గొన్నారు.






## కేంద్ర సాయుధ పోలీస్ బలగాల ప్రదర్శన

- ప్రశాంతంగా ఎన్నికల్లో సహకరించాలి

**రఘునాథపాలెం, నవంబర్ 3, ప్రభాతవార్త :**
అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర సాయుధ పోలీస్ బలగాల ప్రదర్శన నిర్వహించారు ప్రశాంతంగా ఎన్నికల్లో సహకరించాలని ఈ మేరకు సాయుద పోలీస్ బలగాలతో పాటు ఖమ్మం నియోజకవర్గ పోలీసులతో కలిసి రఘునాథపాలెం, మంచుకొండ, బుడిదంపాడు, పాపటపల్లి గ్రామాల్లో కవాతు నిర్వహించారు. పోలింగ్ రోజున ఓటర్లలో ఎలాంటి భయాందోళనలు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగాపెట్టుకొని ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ మేరకు ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమీషనరేట్ డిసిపి ప్రసాద్‌రావు ఎసిపి హరికృష్ణ, సిఐ శ్రీధర్, ఎస్ఐ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా కొంకిమళ్ల నామినేషన్ దాఖలు

**ప్రభాతవార్త ఖమ్మం, నవంబర్ 3:**
ఖమ్మం అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా కొంకిమళ్లసాయికుమార్ శుక్రవారం తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదర్శసురభి కి నామినేషన్ ప్రతుల సెట్టును అందచేశారు.

## నామినేషన్ వేసిన పిరమిడ్ అభ్యర్థిని శైలజ

**ప్రభాతవార్త ఖమ్మం, నవంబర్ 3:**
ఖమ్మం అసెంబ్లీ ఎన్నికల బరిలో పోటీచేస్తున్న నియోజకవర్గ పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థినిగా కాటేపల్లి శైలజ నామినేషన్ వేశారు. శుక్రవారం తన అనుచరులతో కలిసి నేరుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదర్శసురభి సమక్షంలో నామపత్రాలను సమర్పించారు.

## భారాసకు భారీ షాక్

- తుమ్మలకు మద్దతుగా చేరికలు

**రఘునాథపాలెం నవంబర్ 3, ప్రభాతవార్త :**



రఘునాథపాలెం మండలం జంట గ్రామాలైన కోయచెలక, రేగులచెలక గ్రామాల్లో అధికార భారాసాకు భారీ షాక్ తగిలింది, ఈ గ్రామాల్లో శుక్రవారం రాత్రి జరిగిన ఆత్మీయసమ్మేళనంలో పాల్గొన్న ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో బిఆర్ఎస్‌కు స్వస్తి పలికి కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కోయచెలక ఎంపిటీసి బలుసుపాటి సుజాతనాగేశ్వరరావు, ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణ, యండపల్లి సత్యం, అమరం అప్పారావు, తోట పుల్లయ్య, మాదంశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రెండువందల కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గౌరి, నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, మానుకొండ రాధాకిశోర్, పుచ్చకాయల వీరభద్రం, కార్పొరేటర్ మలీదు జగన్మోహన్‌రావు, మారం కరుణాకర్‌రెడ్డి, మాదంశెట్టి హనువంతరావు, యండపల్లి జగన్మోహన్‌రావు, చెరుకూరి ముత్తయ్య, యండపల్లి వెంకటేష్, చెరుకూరి సీతారాములు పాల్గొన్నారు.




## ప్రయాణికుల భద్రత బస్సు డ్రైవర్ల బాధ్యత

**- మణుగూరు ఆర్టీసీ డీపో మేనేజర్ స్వామి**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 03:*



ప్రయాణికుల భద్రత బస్సు డ్రైవర్ల బాధ్యత అని మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ స్వామి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు డిపో ఆవరణంలో ఆర్టీసీ హైర్‌బస్సు డ్రైవర్లకు యూనియన్ గుర్తింపు కార్డులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సురక్షత మైన ప్రయాణం ఆర్టీసీ బస్సులోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ కనకదుర్గ, హెచ్‌సీ వెంకటేశ్వర్లు, మూర్తి, గణేష్, లూర్ధయ్య, సంతోష్, ప్రవీణ్, అన్వేష్, బాలు, వీరేందర్, హుస్సేన్, అఖిల్, సందీప్‌రెడ్డి, మణికుమార్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కుటుంబాల్లో వెలుగులు

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్03:*



సింగరేణి కార్మికుల కుటంబాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపారని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి. వెంకట్రావుతో కలిసి మణుగూరు ఏరియా పీకేఓసీ-2 వద్ద జరిగిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన సింగరేణి సంస్థ అభివృద్ధికి యావత్ సింగరేణి కార్మికలోకం ఆయనకు అండగా ఉంటుందన్నారు. సింగరేణి సంస్థ కార్మికులు అంటే సీఎం కేసీఆర్‌కు ఎంతో ప్రేమ అన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు, జడ్పీటీసీ పోషం నర్సింహారావు, అబ్దుల్ రవూఫ్, వీరభద్రయ్య, కుర్రి నాగేశ్వరరావు, ఎడ్ల శ్రీను, వర్మ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహాలను సందర్శచిన ప్రభుత్వ విప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్03:*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శుక్రవారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు అశ్వాపురం మండలం మిట్టగూడెం గ్రామానికి చెందిన వేమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి(60), మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్‌కు చెందిన అక్కినేపల్లి శ్రీనివాస్(23)ల మృతదేహాలను సందర్శించి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, అశ్వాపురం మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కష్ట సుఖాల్లో తోడుగా ఉంటాం

**- సింగరేణీయులు ఆశీర్వదించాలి**

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ జనరల్ బాడి సమావేశంలో ప్రభుత్వ విప్ రేగా, ఎంపీ మాలోత్ కవిత**

**-సంక్షేమ ప్రదాత రుణం తీర్చుకోవాలి**

**-టీబీజీకేస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి, వెంకట్రావు, మిర్యాల రాజిరెడ్డి**




*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్03:*

సింగరేణి కార్మికుల కష్టసుఖాల్లో తోడుగా ఉంటామని, సింగరేణీలు వారి కుటుంబ సభ్యులు ఆశీర్వదించాలని, అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధికమెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవితలు అన్నారు. మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు గురువారం రాత్రి టీబీజీకేఎస్ జనరల్ బాడి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎవ్వరూ ఎన్ని ట్రిక్కులు పన్నినా, కుట్రలు చేసినా గెలుపు బీఆర్ఎస్‌దే అన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధి, సింగరేణి కార్మకుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేకరకాల సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలుకు చర్యలు తీసుకున్నారని వారు అన్నారు. సీపీఐ, సీపీఎ, కాంగ్రెస్ పార్టీల అనుబంధ సంఘాలుపోగొట్టిన అనేక హక్కులను తిరిగి సాధించామని అన్నారు . యావత్ సింగరేణి కార్మిక వర్గం కారు గుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. అనంతరం టీబీజీకేస్ రాష్ట్ర అధ్యక్షులు బి. వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డిలు మాట్లాడుతూ కారుణ్య నియమాకాల కారణ జన్ముడు, సంక్షేమ ప్రధాత సీఎం కేసీఆర్ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని అన్నారు. పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి రేగా కాంతారావును భారీ మోజార్టీతో గెలిపించాలన్నారు. అప్పడే అన్ని వర్గాల ప్రజలు, సింగరేణి కార్మికులు సంతోషంగా ఉంటారని వారు అన్నారు. ఈ సమావేశంలో ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు, అబ్దుల్‌రవూఫ్, వీరభద్రయ్య, కాపా శివాజి, వర్మ, సీహెచ్‌వీ రెడ్డి, బానోత్ కృష్ణ, సీహెచ్ అశోక్, అన్ని గనుల ఫిట్ సెక్రటరీలు, ఫిట్ కమిటీ సభ్యులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ సర్వసభ్యసమావేశం

*అశ్వాపురం,నవంబర్03,ప్రభాతవార్త.*



మండల కాంగ్రెస్ పార్టీ సర్వసభ్యసమావేశం శుక్రవారం అశ్వాపురంలోని తుళ్ళూరి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని 24గ్రామపంచాయతీలలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముత్తినేని సుజాత, ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్దిగా పోటీచేస్తున్న పాయం వెంకటేశ్వర్లును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్ధి పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన హయాంలోనే పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని, ఉమ్మడి ఖమ్మంజిల్లాలో కాంగ్రెస్ పార్టీ క్లీన్‌స్వీప్ చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మొండికుంటలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ప్రారంభం

*అశ్వాపురం,నవంబర్03,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని మొండి కుంటలోని రాజీవ్ గాంధీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాల యాన్ని శుక్రవారం పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి పాయం వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు తోట నాగయ్య, బుర్రి సాయిలు, దేరంగుల వెంకులును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, మొండికుంట మల్లెలమడుగు ఎంపీటీసీలు కమటం నరేష్ బేతం రామకృష్ణ నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ సర్పంచ్

*పినపాక, నవంబర్ 03, ప్రభాతవార్త*



మండల పరిధిలోని పోట్లపల్లి గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ సర్పంచ్ తోలెం కళ్యాణి మాజీ ఎంపి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన సర్పంచ్ కళ్యాణికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్టీ కండువా కప్పి సాదారంగా ఆహ్వానించారు. సర్పంచ్ కళ్యాణితో పాటు పార్టీలోకి తోలెం స్వప్న , పోలేబాయిన సుశీలమ్మ, కొమరం భీమయ్య, సేరు మల్లయ్య, బడే వెంకటేశ్వర్లు చేరారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీకి సీమంతం

*అశ్వాపురం,నవంబర్03,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని మల్లెలమడుగు-1కేంద్రంలో శుక్రవారం వాసం ధనలక్ష్మి గర్భిణీ స్త్రీకి సీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు గర్భిణీ సమయంలో తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు, జాగ్రత్తల గురించి వివరించి దీవించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రెడ్డి అరుణ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు పద్మజ ఆశా కార్యకర్త సుశీల తల్లులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

*అశ్వాపురం,నవంబర్03,ప్రభాతవార్త.*



రోడ్డుప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన ఘటన శుక్రవారం మధ్యాహ్నాం మండలపరిధిలోని జగ్గారంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మిట్టగూడెంకు చెందిన వేమి రెడ్డి వెంకటేశ్వరరెడ్డి(61)తన టీవీఎస్‌పై మిట్టగూడెం వస్తుండగా జగ్గారంవద్ద వేగంగా వచ్చిన లారీ ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని, లారీ ఆపకుండా వెళ్ళినట్లు తెలిపారు.

# కెసిఆర్ కుటుంబం తెలంగాణ సంపదను దోచుకుంది

## బిజెపి అభ్యర్థి రవీంద్ర నాయక్

**కామేపల్లి,నవంబర్ 3, ప్రభాతవార్త :** తెలంగాణ సంపదను సీఎం కేసీఆర్ కుటుంబం దోచుకుందని కెసిఆర్ పాలనలో సామాజిక న్యాయం స్వయం పాలన మచ్చుకైన కనిపించడం లేదని మాజీ మంత్రి, బిజెపి ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థి దారావత్ రవీంద్ర నాయక్ మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రమైన కామేపల్లి లో బిజెపి ఎన్నికల మండల కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు జర్పల రామారావు అధ్యక్షతన జరిగిన సభలో రవీంద్ర నాయక్ మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో నీళ్ల నిధులు నియమకాలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో కోట్లాది రూపాయల తెలంగాణ సంపదను కెసిఆర్ ఫ్యామిలీ ఖతం చేసిందని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ప్రజలను మరోసారి మోసం చేయడానికి పచ్చి అబద్దాలు చెబుతున్నారని తెలంగాణ సమాజాన్ని తన మాయ మాటలతో మరోసారి మోసం చేయడానికి ప్రజల ముందుకు వస్తున్నారని ఆయన మోసపూరిత నాటకాలను



ప్రజలు గమనించాలని కోరారు. తెలంగాణలో ఒక కోటి పది లక్షల ఎకరాల భూమి ఉంటే అంతకంటే అదనంగా ఉందని అదనపు లెక్కలు చెప్పి తెలంగాణ సమాజాన్ని మభ్యపెడు తున్నారని విమర్శించారు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో రీ డిజైన్ చేసి 1.30 వేలకోట్లు ఖర్చు చేశారని ఇప్పుడు అది కూలిపోతుందని అన్నారు. కులవృత్తుల కార్పోరేషన్ లను నిర్వీర్యం చేశారని మిషన్ భగీరథ పెద్ద స్కామ్ అని పేర్కొన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో పురుగుల అన్నం పెడుతున్నారని విద్యార్థులను ఎలుకలు కరుస్తున్నాయని అయినా కెసిఆర్ గొప్పలు చెప్పున్నారని విమర్శించారు. తనకు కేసీఆర్ కు మధ్యనే పోటీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సమన్వయకర్త నాళ్ళ సోమసుందర్, ఆ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ బలగాని గోపికృష్ణ, రాష్ట్ర ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు భాగం రంగారావు, పోలూరి రామచంద్రయ్య, ఉమ్మడి జిల్లా మాజీ బిజెవైఎమ్ అధ్యక్షులు మురళి, ఆ పార్టీ భూ సంరక్షణ కన్వీనర్ భూక్య శ్రీను నాయక్, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్, ఓ బి సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకటనారాయణ, ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాయల రమణయ్య, సీనియర్ నాయకులు కొమ్మినేని భద్రయ్య, కావర్తి వెంకటాచారి, జరపల కృష్ణ, దీవెల నరసింహారావు, జర్పల శేషమ్మ, కొంగ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్రనాయక్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

## భట్టుకు ఈటెల భరోసా

**కామేపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త :** గిరిజనుల రిజర్వేషన్ పోరాటంలో ఇల్లందు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి మాజీ మంత్రి ధారావత్ రవీంద్ర నాయక్ అమర్ సింగ్ తిలావత్ జాతి పెద్దలందరినో ఐక్యమత్యంతో కూడగట్టుకుని జాతి కొరకే అహర్నిశలు పాటుపడ్డ మహా నాయకులని ఇల్లందు నియోజకవర్గంలో టికెట్ రావడం నిజంగా గిరిజనుల అదృష్టంగా భావిస్తున్నామని కామేపల్లి మండల గరిడేపల్లి గ్రామానికి చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు బట్టు నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్, హుజురాబాద్ శాసనసభ్యులు తెలంగాణ ఉద్యమ నేత ఈటెల రాజేందర్ తో మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్ ఆధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గ రాజకీయ పరిణామాల గురించి బి జెపి యాస్పరెంట్ భట్టు నాగేశ్వరరావు శుక్రవారం సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్ గిరిజన 12 నియోజకవర్గాల శసనసభ స్థానాల గురించి చర్చించారు. అదే సందర్భంలో నాగేశ్వరావు ఇల్లెందు శాసనసభ టికెట్ ఆశించి గ్రౌండ్ లెవెల్లో పార్టీ అభివృద్ధి గురించి గ్రామస్థాయి లీడర్ల నుండి జిల్లా స్థాయి లీడర్ల వరకు అందరితో మమేకమై నిరుపేదలైన ప్రజలకు తమ వంతు ఆర్థిక సహాయ సహకారాలను అందిస్తూ



ఎనలేని కృషి చేసినరని కష్టపడదారని నాగేశ్వరావు పార్టీలో సముచిద స్థానం కల్పించాలని అమర్ సింగ్ తిలావత్ ఈటెల రాజేందర్ ని కోరారు. దీంతో ఈటల రాజేందర్ స్పందిస్తూ తప్పకుండా నాగేశ్వరావుకి పార్టీలో మంచి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత తుమ్మలను గెలిపించండి

**కామేపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త :** తెలంగాణలోనే కాక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా అనేక సార్లు పనిచేసి ఎంతో అనుభవం ఉన్న రాజకీయ నాయకుడిగా, గోదావరిపై కరకట్ట, నక్సల్స్ ప్రాబల్యం ఉన్న ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రాంతంలో సైతం రోడ్ల నిర్మాణం, ఖమ్మంలో ప్రకాష్ నగరన బ్రిడ్జి, బైపాస్ రోడ్డు నిర్మాణం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుని గెలిపించాల్సిందిగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని 14వ డివిజన్ మధురానగర్ రోడ్ నెంబర్ 3లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ హస్తం గుర్తుకు ఓటెయ్యాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఖమ్మం పట్టణ ప్రాంతం చాలా వెనుకబడి ఉన్నదని, తుమ్మల భరోసాతో, తుమ్మల ఇచ్చిన ధైర్యంతో ఆంధ్ర వాళ్ళు ఇక్కడే స్థిరపడి ఉద్యోగాలు వ్యాపారాలు చేస్తున్నారు. అంతేకాకుండా పట్టణ మౌలిక సదుపాయాలని ఎప్పటికప్పుడు అభివృద్ధి చేయడం ద్వారా ఈనాడు నగరంగా రూపుదిద్దుకున్నది. ఇప్పుడు కనిపించే అభివృద్ధి తుమ్మల హయాంలోనే జరిగిందని, ప్రతి



ఒక్కరూ అభివృద్ధికి పాటుపడే తుమ్మల నాగేశ్వరరావు జరిగిందని, ప్రతి ఒక్కరూ అభివృద్ధికి పాటుపడే తుమ్మల నాగేశ్వరరావుని గెలిపించాల్సిందిగా ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం నాయకులు గుమ్మ రోశయ్య, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, మూడు ముంతల గంగరాజు, వాసిరెడ్డి నాగేశ్వరావు, బొమ్మిడి శ్రీనివాస్, నరసింహారావు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న వరి పంటను కాపాడిన ట్రాన్స్ కో లైన్మెన్ ముడిక

**కామేపల్లి,నవంబర్ 3, ప్రభాతవార్త :** కామేపల్లి మండలం మద్దిగూడెం లో పది రోజుల క్రితం ట్రాన్సరమ్ కాలిపోయింది ఆ ట్రాన్సార్మర్ వరి పొలంలో ఆర కిలోమీటర్ మధ్యలో ఉంది దాన్ని బయటకు తీసుకోని రావటానికి విద్యుత్ శాఖ కు తీవ్ర ఇబ్బందిగా ఉంది. స్థానికి లైన్ మెన్ ముడిక శ్రీనివాస్ రైతుల ఇబ్బందిని గమనించి పై అధికారులతో సంప్రదించి రైతుల ఇబ్బంది తీర్చే విధంగా అరకిలో మీటర్ పొలాల మధ్యలో ఉన్న ఈ నియంత్రికంను రైతుల సహాయంతో బయటకు తీసుకోని వచ్చి దిమ్మ కట్టించి లైన్ వేసి రైతులకు ఊరట శుక్రవారం కల్పించారు. రైతులకు ఇబ్బందిగా ఉన్న పరిస్థితిని గమనించి ఇక్కట్లను తొలగించిన లైన్ మెన్ ముడిక శ్రీనివాస్ కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఎండిపోతున్న పంటలు కాపాడినందుకు కొత్త



లింగాల ఏడిఈ వై వి ఆనంద్ కుమార్, ఏ ఈ ఎన్. శ్రీనివాసులు కూడా రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇల్లెందు వార్త

## బస్ షెల్టర్‌ను చేపల దుకాణంగా మార్చారు...



**ఇల్లందు,అర్బన్,నవంబర్3, ప్రభాతవార్త:** వివిధ ప్రాంతాల నుంచి వచ్చి వెళ్ళే ప్రయాణికులు, ప్రజలకు అవసరం కోసం స్వయంగ జిల్లా కలెక్టర్ పట్టణంలో పలు ప్రాంతాల్లో బస్‌షెల్టర్స్ ను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను అదేశించింది. జిల్లా కలెక్టర్ అదేశాలతో మున్సిపల్ అధికారులు ఈ బస్‌షెల్టర్స్ ను ఏర్పాటు చేసింది. అయితేఈ బస్ షెల్టర్స్ కొందరికి ప్రయాణికులకు కాకుండా ఆశ్రయాన్ని కలిస్తుంటే, మరో ప్రాంతంలో వివిధ చిరు వ్యాపారులకు నీడల మారింది. ఇక బుగ్గవాగువద్ద ఉన్న బస్‌షెల్టర్ ముందు నిత్యం చేపల అమ్మకాలు జరుపుతున్నారు. ఈ చేపల నుంచి వచ్చే వాసనతో అక్కడికి వచ్చే ప్రయాణికులు ఒక్క నిమిషంకూడా నిల్వలేని పరిస్థితి. నిత్యం ఈ ప్రాంతం చూటు తిరిగే మున్సిపల్ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించటం ప్రజలను అగ్రహానికి గురిచేస్తుంది. ఏదిఏమైన అధికారులు ఇక్కడ చేపల వ్యాపారస్తులనకు మరో ప్రాంతాని తరలించి బస్‌షెల్టర్‌ను ప్రయానికులకు అందుబాటులోకి తీసుకోని రావాలని కోరుతున్నారు.

## అమరుల త్యాగాలు మరువలేనివి : గుమ్మడి



**ఇల్లందు,అర్బన్,నవంబర్2, ప్రభాతవార్త:** పేద ప్రజల సమస్యల కోసం పాలక ప్రభుత్వాలతో పోరాటం చేసిన ఎందరో త్యాగమూర్తుల త్యాగాలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే గుమ్మడినర్సయ్య అన్నారు. శుక్రవారం పాతబస్టాండ్ వద్ద యాకుబ్‌షావలి అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పీడిత ప్రజల కోసం అనేక పోరాటలు చేసి అసువులు బాసిన అమరుల త్యాగాలను నేటితరం నాయకులు ఆదర్శనంగా తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పేద ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన నాటి తరం నాయకుల పోరాటలను స్ఫూర్తిగా తీసుకోని నేటితరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రఘు, కాపాటి వృద్దన్న, విరన్న, శేషన్న, బాస్, పాషా, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జగదీష్‌రెడ్డి కాన్వాయ్ తనిఖీ

**సూర్యాపేట, నవంబర్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ముమ్మరంగా తనిఖీలను నిర్వహిస్తున్నారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి కాన్వాయ్‌ని సూర్యాపేట సమీపంలోని విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై చెక్ పోస్టు వద్ద శుక్రవారం పోలీసులు తనికీ చేశారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి పోలీసులకు మంత్రి జగదీష్‌రెడ్డి పూర్తిగా సహకరించారు. మంత్రి వాహనంతో పాటు ఆయన వెంట ఉన్న ఇతర వాహనాలను సైతం పోలీసులు చెక్ చేశారు. కారులోని డాష్ బోర్డులను సైతం క్షుణ్ణంగా తనిఖీ చేసి డబ్బు ఉందా అంటూ ఆరా తీశారు. తమ వాహనం మొత్తం, వెంట ఉండి మరీ, పోలీసులకు చూపించారు. వాహన తనికీ అనంతరం మంత్రికి అధికారులు ధన్యవాదాలు తెలిపారు.

# మండలంలో మెచ్చా ఎన్నికల ప్రచారం

### స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు

### బిఆర్ఎస్‌లో పలువురు చేరిక

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు శుక్రవారం అశ్వారావుపేటలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా పట్టనంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, శ్రీ లక్ష్మిగణపతి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పట్టణంలో ప్రచారం ప్రారంభించగా స్థానిక మద్దిరావమ్మగుడి సెంటర్‌లో పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాగా వారికి మెచ్చా నాగేశ్వరరావు పార్టీ జెండా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మండలంలోని గాండ్లగూడెం, రామన్నగూడెం, అనంతారం గ్రామాల్లో పర్యటించగా గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. మెచ్చా ఇంటింటికి తిరిగి కెసిఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుండగా ప్రతి గడపకు ఏదో ఒక పథకం అందుతుందని అన్నారు. మరలా బిఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని, కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# హుజూర్‌నగర్‌లో జోరందుకున్న ప్రచారం

### - పార్టీ చేరికలకు ప్రాధాన్యమిస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్- ప్రచారంలోకి బిజెపి అభ్యర్థి శ్రీలతారెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. నియోజకవర్గంలోని 7 మండలాల్లో ప్రధాన పార్టీల ప్రచార రథాల మైక్ మోతలతో అభ్యర్థులప్రచారం జోరుగా సాగుతుంది. ప్రధాన పార్టీల మధ్య ఈసారి పోటీ నువ్వా నేనా అన్నట్లు హుజూర్‌నగర్ రాజకీయాలు మారాయి. జిల్లాలో ఆం ధ్రా సరి హద్దు ప్రాంతమైన హుజూర్‌నగర్ నియోజకవర్గంలో హుజూర్‌నగర్, మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు మండలాలు ఉన్నాయి. నియోజకవర్గం ఏర్పడిన తర్వాత ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రస్తుత ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మూడుసార్లు 2009, 2014, 2018లలో గెలిచారు. అయితే కాంగ్రెస్ అధిష్టానం సూచనల మేరకు ఇక్కడ ఎమ్మెల్యే పదవికి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాజీనామా చేసి నల్లగొండ ఎంపిగా పోటీ చేసి గెలవడంతో ఇక్కడ ఖాళీ అయిన అసెంబ్లీ స్థానానికి 2019లో ఉప ఎన్నిక జరిగింది. ఈ ఉప ఎన్నికల్లో కాం గ్రెస్ అభ్యర్థిగా ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సతీమణి, కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పోటీ చేయగా అప్పటి టిఆర్ఎస్ పార్టీ (ప్రస్తుత బిఆర్ఎస్) అభ్యర్థిగా 2018లో మొదట పోటీ చేసి ఎన్నిక ల్లో ఓడిపోయినా శానంపూడి సైదిరెడ్డి రెండవసారి ఉప ఎన్నికల్లో 43వేల ఓట్ల భారీ మెజారీ టీతో గెలివారు. తిరిగి మరోసారి జరుగుతున్న సాధారణ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య ఆధిపత్య హోరాహోరీ పోరు మొదలైంది. నియోజకవర్గంలో ఎంతో మంది స్థానిక సంస్థల ప్రతినిధులు మొదట కాం గ్రెస్‌లో గెలిచి అధికార పార్టీలో చేరడంతో నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేని విధంగా 7 మండలాల్లో నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఏర ్పడ్డారు. గత నెలరోజులుగా తిరిగి బిఆర్ఎస్ నుంచి కాం గ్రెస్‌లోకి పార్టీ మారిన ప్రజా ప్రతినిధులు చేరడంతో ఈ రెండు పార్టీల మధ్య నియోజకవర్గ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఏ ప్రజా ప్రతినిధి ఏ పార్టీలోఉంటారో, చేరతారో తెలియని అయోమయ పరిస్థితిప్యాకేజీ రాజకీయాలు ప్రారంభమయ్యాయని గుస గుసలు వినపడుతున్నాయి. నియోజకవర్గంలో ఇప్పటి వరకు పోటీ చేసే ప్రధాన పార్టీల అభ్యర్థులుగా కాంగ్రెస్ నుంచి ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బిఆర్ఎస్ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బిజెపి నుంచి నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్‌గాపని చేసిన చల్లా శ్రీలతారెడ్డిలు కాగా నియోజకవర ్గంలో ఓజో ఫౌండేషన్ పేరుతో పిల్లుట్ల రఘు కొన్ని సంవత్సరాలుగా సేవ, అభివృద్ధి కార్యక్రమాలు, విద్యార్థులకు పోటీ పరీక్షల ఉచిత శిక్షణలతో ఏదైనా ప్రధాన పార్టీ ద్వారా పోటీ చేయాలని ప్రయత్నించి చివరకు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా గెలుపు కోసం ప్రచారం చేయడం జరుగుతుంది. హుజూర్‌నగర్ అసెంబ్లీకి ఈ నాలుగు పార్టీల అభ్యర్థులే గత కొన్ని రోజులుగా ప్రచారాల జోరుకొనసాగిస్తున్నారు. బిఎస్‌పి అభ్యర్థిగా నేరేడుచర్ల ప్రాంతానికి చెందిన రాపోలు నవీన్‌ను ప్రకటించినా ఇంత వరకు నియోజకవర ్గంలో ప్రారంభమైనట్లు ఎ క్కడ కనపడలేదు. బిజెపి అభ ్యర్థిగా ప్రకటించిన తర్వాత చల్లా శ్రీలతారెడ్డి నియోజకవర్గంలో రెండు రోజులుగా ప్రచారం ఉధృతం చేశారు. అందులో భాగంగా ఆమె నియోజకవర్గకేంద్రంలో పార్టీ నాయకులతో సమన్వయ సమావేశాలతో పాటు ప్రచారాన్ని ప్రారంభించారు. దీంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య ఉన్న ద్విముఖ పోటీ కాస్తా బిజెపి అభ్యర్థి రాకతో త్రిముఖ పోటీగా మారనుంది. ఇక వామపక్ష పార్టీలైన సిపిఎం, సిపిఐలు పొత్తులు కుదుర్చుకొని కాంగ్రె స్‌తో ముందుకు పోవాలని ప్రయత్నించినా ఆ ప్రయత ్నలు బెడిసి కొట్టడంతో ఇక్కడ సిపిఐ, సిపిఎంల మధ్య అవగాహనతో ఇక్కడ సిపిఎం పోటీ చేయ డానికి ప్రయత్నిస్తున ్నట్లు ఆ పార్టీవర్గాలు ప్రకటించాయి. ఏది ఏమైనా ఈసారి హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎని ్నకల్లో మద్యం, ధన ప్రవాహం ఏరులై పారే అవకాశముందని









## సమావేశాలకు సువిధ అనుమతి తప్పని సరి :తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్

*పినపాక, నవంబర్ 03, ప్రభాతవార్త*

ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అందరూ ఎన్నికల నియమావళి పాటించాలని, లేకపోతే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ అధికారికంగా షెడ్యూల్ ప్రకటించిందని, నవంబర్ 30న పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించబడతాయని తెలిపారు. రాజకీయ పార్టీలు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించ వద్దని సూచించారు. సువిధ యాప్‌లో అనుమతి తీసుకోవాలని తెలిపారు. 50వేల రూపాయలు మించి తీసుకెళ్లే వ్యక్తులు నగదుకు సంబంధించిన వివరాలు తనిఖీ అధికారులకు చూపించాల్సి ఉంటుందని తెలిపారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని, ప్రభుత్వ స్థలాల వద్ద ప్రచారం చేయవద్దని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రమేష్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు బాలకృష్ణ, వీరభద్రం, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.






## పేటలో ఎన్నికల నామినేషన్‌లకు ఏర్పాట్లు పూర్తి



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 3 ప్రభాతవార్త:*

నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో ఎన్నికల నామినేషన్‌లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తుంది. ఎన్నికల కమీషన్ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌ల ప్రక్రియకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నోటీస్ బోర్డులో వివరాలు పొందుపరిచారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి రాంబాబు పర్యవేక్షణలో పగడ్డంధీగా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌ల స్వీకరణ ప్రక్రియ ఈనెల 10వ తేదీ సాయంత్రం 3గంటల వరకూ జరుగుతుందని తెలిపారు. ప్రతీ రోజు ఉదయం 11గంటల నుండి నామినేషన్‌లు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. నామినేషన్ పత్రాలు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో దొరుకుతాయని అభ్యర్థులు గమనించాలని అన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో దరఖాస్తులు సమర్పించాలని నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థి సహా ఐదుగురికి మాత్రమే అనుమతి అని అన్నారు. 13వ తేదీ ఉదయం 11గంటల నుండి దరఖాస్తులు పరిశీలన, స్క్రూట్నీలు జరుగుతాయని, 15వ తేదీ సాయంత్రం 3గంటల లోపు నామినేషన్‌లు ఉపసంహారణ చేసుకోవచ్చునని తెలిపారు. ఎన్నికల తేదీ నవంబర్ 30 గురువారం కాగా ఉదయం 7గంటల నుండి సాయంత్రం 4గంటల వరకూ పోలింగ్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గం సమస్యాత్మక ప్రాంతంగా గుర్తించబడటంతో 1గంట ముందుగానే పోలింగ్‌ప్రక్రియ ముగుస్తుందని డిసెంబర్ 3న ఫలితాలు వెలువడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తహశీల్దార్ కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

తొలిరోజు నామినేషన్‌లు నిల్:

అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మొదటి రోజు నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభం కాగా శుక్రవారం ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాంబాబు ఒ ప్రకటనలో పేర్కొన్నారు.

## సిపిఎం అభ్యర్థిగా పిట్టల అర్జున్

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 3 ప్రభాతవార్త:*



అశ్వారావుపేట నియోజకవర్గ సిపిఎం పార్టీ అభ్యర్థిగా పిట్టల అర్జున్‌ను నియమిస్తూ రాష్ట్ర కమిటీశుక్రవారం ప్రకటించింది. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పార్టీ పోటీ చేసే నియోజకవర్గాలు, అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. ఈ క్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గానికి గాను సిపిఎం అనుబంధ సిఐటియు జిల్లా నాయకులు పిట్టల అర్జున్‌ను నిమించింది. దమ్మపేట మండలంకు చెందిన అర్జున్ 1975లో జన్మించగా 1994 నుండే ఎస్ఎఫ్ఐ ద్వారా రాజకీయ ప్రస్తానం ప్రారంభమైంది. విద్యార్థి దశలోనే వామపక్ష భావజాలంతో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషిచేసి గుర్తింపు తెచ్చుకొని కార్మిక శ్రామిక రంగాల పథగామిగా పనిచేస్తూ సిఐటియు జిల్లా నాయకులుగా పనిచేస్తున్నారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్నభోజన కార్మికుల, భవన నిర్మాణ రంగ కార్మికులు, హమాలీల సమస్యలపై అర్జున్ నిరంతరం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు.

## ఇద్దరు నామినేషన్ల స్వీకరణ

**ఆలేరు :** నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో ఆలేరు 97 కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఎమ్మెల్యే అబ్యర్థి బీర్ల అయిలయ్య, యుగ తులసి పార్టీ ఎమ్మెల్యే అబ్యర్థిగా కందాడి మణిపాల్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేసి అదనపు కలెక్టర్ వీరారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, బ్లాక్ కాంగ్రెస్ పాల్గొన్నారు.




# మండల వ్యాప్తంగా పలు స్కూళ్లలో ఫరక్ నిర్వహణ



**కారేపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త :**

స్టేట్ లెవెల్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వేలో భాగంగా సింగరేణి మండలంలో శుక్రవారం 24 పాఠశాలల్లో మందికి పైగా విద్యార్థులకు ఫరక్ పరీక్షలు పరీక్షలు నిర్వహించారురాష్ట్రాలలో బ్లాక్ స్థాయి వరకు పాఠశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని, అభివృద్ధి అవసరమయ్యే ప్రాంతాలను గుర్తించేందుకు సర్వే చూస్తుంది. ఈ సర్వే జిల్లా స్థాయిలో నిర్వహించబడే విద్యా మంత్రిత్వ శాఖ వార్షిక జాతీయ సాఫల్య సర్వే ( ఎన్ఏఎస్ ) కి పూర్వగామిగా పనిచేస్తుంది. మొదటి ఎస్ఇఏఎస్ ( స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే) ఫరక్ పరీక్ష . 3వ 9వ తరగతి విద్యార్థులకు అభ్యసన ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు సర్వే రూపొందించబడింది. బ్లాక్ స్థాయిలో పని చేస్తోంది, సర్వే విద్య యొక్క పునాది, ప్రిపరేటరీ నుండి మధ్య దశల వరకు విస్తృత శ్రేణి సామర్థ్యాలపై ఆధారపడి ఉంటుంది. విద్యార్థులకు పాఠశలల్లో బోధించే ఇంగ్లీష్ హిందీ గణితం సబ్జెక్టులలో విద్యార్థులకు ఎలా అవగాహన ఉందని తెలుసుకునే క్రమంలో విద్యార్థుల సామర్థ్యాలకు ఎలా అవగాహన ఉందని తెలుసుకునే క్రమంలో విద్యార్థుల సామర్థ్యాలకు సంబంధించి శాంపిల్ సర్వేలో భాగంగా ఫరెక్ పరీక్షలు నిర్వహించారు 24 పాఠశాలల్లో ఆయా తరగతుల్లో నేర్యుకున్న పాఠ్యాంశాలకు సంబంధించి ఏమాత్రం అవగాహన ఉందో ఈ పరీక్షల ద్వారా గుర్తించే క్రమంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు సింగరేణి మండలం మాదారం జెడి ఏవి పాఠశాలలో పరీక్షల నిర్వహణను మండల విద్యాశాఖ అధికారి డి జయరాజ్ పరిశీలించారు పరీక్షల నిర్వహణకు సంబంధించి పలు అంశాలను సంబంధిత పరీక్షల నిర్వాహకులకు సూచించారు.

# వైరాలో నామినేషన్ ప్రక్రియకు సర్వం సిద్ధం



**వైరా,నవంబర్03,ప్రభాతవార్త:**

వైరా అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ వేసేందుకు ఈ నెల30వ తేదీన జరగనున్న ఎన్నికకు వైరా తహాశీల్దార్ కార్యాలయంలో సర్వం సిద్ధం చేశారు. శుక్రవారం నుంచి ఈ నెల10వ తేదీ వరకు తహాశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ స్వీకరించ నున్నారు. ఈ మేరకు తహాశీల్దార్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో భారీ పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేవారు. నామినేషన్ స్వీకరించి తహాశీల్దార్ కార్యాలయానికి 200 మీటర్ల దూరంలోనే అభ్యర్థుల అనుచరులను నిలిపేసేం దుకు జాతీయ ప్రధాన రహదారిపై అధికారులు ప్రత్యేకంగా మార్కింగ్ ఏర్పాటు చేశారు. తహాశీల్దార్ కార్యాలయానికి 200 మీటర్ల దూరం నుంచి అభ్యర్థితో పాటు అతనిని బలపరిచే వారిని మాత్రమే నామినేషన్ కేంద్రానికి అనుమ తిస్తారు. అభ్యర్థుల సందేహాలు నివృత్తిపరిచేం దుకు ప్రత్యేకంగా హెల్ప డెస్క్ను తహాశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. అంతేకాక ఉండా నామినేషన్ క్షుణ్ణంగా పరిశీలించేందుకు అధికార బృందానికి సిద్ధంగా ఉంచారు. అభ్యర్థులు నామినేషన్లను వైరా నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ స్వీకరించనున్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు మాత్రమే ఈ నామినేషన్ కేంద్రాల్లో అభ్యర్థులు నామినేషన్ స్వీకరించనున్నారు. నామినేషన్ వేసే కేంద్రాన్ని శుక్రవారం ఉదయం 10గంటల సమయంలో ఏసిపి రెహమాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు సిబ్బంది చేపట్టాల్సిన విధుల గురించి వైరా ఏసిపి, సిఐ సాగర్, కొణిజర్ల ఎస్సై శంకర్‌లకు వివరించారు. వుక్రవారం నుంచి ఈ నెల10వ తేదీ వరకు ఒక సిఐతో పాటు ఇద్దరు ఎస్సైలతో కలుపుకొని మొత్తం 20 మంది పోలీస్ సిబ్బంది ప్రత్యేక పోలీస్ బలగాలు తహాశీల్దార్ కార్యాలయం పరిషత్ ప్రాంతాల్లో బందోబస్తు నిర్వహించ నున్నారు. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల నామినేషన్ వేసే తేదీల్లో ఈ పోలీస్ బందోబస్త్ మరింత పెంచుతామని తెలిపారు.

## విద్యాట్రస్ట్ నుండి లాప్టాప్ అందజేత




**వైరా,నవంబర్03,ప్రభాతవార్త:**

నిరుద్యోగ యువతకు విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఉద్దేశ్యంలో లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా చదువులో రాణిస్తూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు లాప్టాప్ కంప్యూటర్స్ అందజేస్తున్నామని, లయన్స్‌క్లబ్ విడిజి2 నంబూరు మధు, గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. మురళీకృష్ణ హాస్పిటల్ నందు క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ కల్లూరుకు చెందిన కంభంపాటి రాఘవరావు కుమార్తె బిటెక్ థర్డ్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని కంభం పాటి రశ్మితకు లయన్స్ విద్యాట్రస్ట్, లయన్స్‌క్లబ్ వైరా సభ్యుల సహకారం తో లాప్టాప్ కంప్యూటర్ అందజేశామని తెలిపారు. అనంతరం తాటిపూడి ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థిని, విద్యార్థులకు డిఎస్ఏ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తులూరి శ్రీనివాసరావు రూ.6వేలు విలువైన స్కూల్ బ్యాగ్స్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, రీజియన్‌చైర్‌పర్సన్ లగడపాటి ప్రభాకర్, చింతోజు నాగేశ్వర రావు, కార్యదర్శి అబ్బూరి రమేష్,కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, కొల్లా రాంబాబు, కట్ల సురేష్, రాఘవరావు, సిహెచ్.బద్రినాథ్, పంచాయతీ కార్యదర్శి వేణు, సంఘి, నాగుల్‌మీరా, సుదర్శన్, శ్రీరామ్, మంగమ్మ, అంగన్‌వాడీ టీచర్ శారదారాణి పాల్గొన్నారు.

# మహిళలకు అండ గులాబీ జెండా-ఇంటింటి ప్రచారంలో సునీత



**వైరా,నవంబర్03,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నందు కౌన్సిలర్ మాదినేని సునీత ఇంటింటి ప్రచారం బూత్ కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ కాలనీ, కూరగాయల మార్కెట్ రోడ్డు, సాయిబాబా మందిరం పరిసర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళలకు అండగా గులాబి జెండా ఉందని సునీత అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని కళ్యాణలక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలు మేనిఫెస్టోలో సౌభాగ్యలక్ష్మి ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు మహిళలకు జీవనభృతిని అందిస్తుందని, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు ఇస్తుందని, ఆసరా పెన్షన్లు రూ.5వేలు, దివ్యాంగులకు రూ.6వేలు ధరల పెరుగుదల నేపద్యంలో పేద కుటుంబాలకు రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తుం దని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, నిత్యం ప్రజల కష్టాలు సుఖాల్లో పాల్పంచుకొని బిఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో గెలిపించాలని అన్నారు. మంచి నాయకులను గుర్తించుకొని ఓట్లు వేయాలని తెలిపారు. అన్ని వర్గాలకు అండగా ఉండే ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు తల్లపురెడినడ గోపాలకృష్ణారెడినడ, ముదిగొండ వెంకట నారాయణ, ఏలూరి నర్సింహారావు, నాని, కృష్ణ పాల్గొన్నారు.

## దగ్గుపాటి జయమ్మకు నివాళులు

నాల్గో వార్డులో నివాసం ఉంటున్న దగ్గుపాటి జయమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి పార్థీవదేహంపై పూలమాల వేసి పలువురు నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో పెరుగు ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, తోటకూర వీరబాబు యాదవ్, వల్లెపు రాము, లింగారావు, వెంకటేష్, పురుషోత్తం, గుత్తికొండ ప్రవీణ్‌కుమార్, గోపాలరావు, నిమ్మతోట రాము, అమర్లపూడి ఆకాష్, రాజేష్, బండి సాయి, దగ్గుపాటి రవి, నీలం రఘు, మర్సకట్ల రవి తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్ర జట్టుకు ఎంపికైన జె డిఏవి విద్యార్థి

**కారేపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త :**



రాష్ట్రస్థాయిలో నిర్వహించు ఎస్ జి ఎఫ్ ఐ రాష్ట్రస్థాయి పోటీలలో అందరి 14 కబడ్డీ జట్టులో సింగరేణి మండలం మాదారం డోలమైట్ టౌన్షిప్ జె డి ఏ వి విద్యార్థి ఎనిమిదవ తరగతి చదువుతున్న డి సందీప్ ఎంపికయ్యారు ఖమ్మంలో ఇటీవల నిర్వహించిన అండర్ 14 కబడ్డీ టీమ్ లో అత్యంత ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి కబడ్డా జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జై మాధవి తెలిపారు. పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి టీంకు ఎంపిక కాంటం పట్ల ఇంచార్జ్ ప్రిన్సిపల్ పి నరసింహారావు పి ఈ టి అనంత్ ఉపాధ్యాయ బృందం సందీప్ ను అభినందించారు రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రదర్శన నిర్వహించి పాఠశాలకు ఖమ్మం జిల్లాకు పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు.

## రోడ్డు వెంట అక్రమంగా చెట్లు నరికిన వ్యక్తి



**కారేపల్లి,నవంబర్ 3, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి శుక్రవారం తెల్లవారు జామున ఆర్ అండ్ బి రోడ్డు వెంట ఉన్న చెట్లను అక్రమంగా నరికాడు. చె ఎంతో విలువైన సుమారు 30 చెట్ల వరకు నరికాడు వీటి విలువ మార్కెట్లో మూడు లక్షల పైగా ఉంటుందనేది అంచనా కాగా ఈ విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి సంబంధిత వ్యక్తిపై పోలీసులకు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు కాగా ఫారెస్ట్ అధికారులు చెట్లు నరికిన ప్రదేశానికి వచ్చి పంచనామా నిర్వహించారు అయితే ఈ విషయం గ్రామస్తులు మండల ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ కు సమాచారం అందించారు. చెట్లను పరిశీలించిన ఆయన సంబంధిత ప్రకారం చెట్లను నరికిన వ్యక్తిపై భారీగా జరిమానా విధించి ఆ ప్రాంతాల్లో చెట్లను తిరిగి నాటి సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవచ్చు అని తెలుస్తుంది దీనికి సంబంధించి ఎంపీడీవో చంద్రశేఖర్ను వివరణ అడగ్గా చెట్లను నరికివేసిన సంబంధింత వ్యక్తికి 30 చెట్ల విలువ 1,50,000 పైగా జరిమానా విధిస్తామని తెలిపారు అదేవిధంగా ఆ వ్యక్తిపై నోటీస్ ఇవ్వడమే కాకుండా జరిమానా చెల్లించకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## 1వ వార్డులో బిఆర్ఎస్ ముమ్మరంగా ప్రచారం

**వైరా,నవంబర్03,ప్రభాతవార్త:**



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు నందు పార్టీ సమన్వయం కమిటీ సభ్యులు మరికంటి శివ ఆధ్వరనయంలో బిసి కాలనీ చర్చీ రోడ్డు ఎక్సైజ్ స్టేషన్ రోడ్డు నందు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టో కరపత్రాలు పంచుతూ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ నెల30వ తారీఖున బానోతు మదన్‌లాల్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో మంచి స్పందన లభించిందని, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు పుప్పాల అనంతరామయ్య, చింతపల్లి బుజ్జి, దేవళ్ళ శ్రీరాములు, అప్పం రమేష్, సారయ్య, వసంతరావు, మున్సిపాల్ కోఆప్షన్ సభ్యుడు అప్పం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి: సండ్ర

- ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తిగా మీ ముందుకు వచ్చా..- దళితులను ఏ మాత్రం పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విస్మరించాలి..

పెనుబల్లి, నవంబర్ 03, ప్రభాతవార్త

పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తిగా మీ ముందుకు వచ్చానని సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. నాలుగో సారి సత్తుపల్లి శాసనసభ్యునిగా నన్ను, మూడో సారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌కి ప్రజా రంజక పరిపాలన అందించే అవకాశం ఇవ్వాలని కోరుతూ శుక్రవారం మండల పరిధిలోని బ్రహ్మాలకుంట, కర్రాలపాడు, తాళ్ళపెంట తదితర గ్రామాలలో సండ్ర ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం వియం. బంజర్‌లో పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని సండ్ర ప్రారంభించారు. సెంటర్లో ప్రతి షాప్‌కు, ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రజా రంజక పరిపాలనందించే బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. దళితులను ఏ మాత్రం పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విస్మరించాలని కోరారు. ఎన్నికల కోసం చాలా





మంది నాయకులు వస్తూ పోతూ ఉంటారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసిన బీఆర్ఎస్‌పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని సండ్ర రాజకీయ పార్టీలపై మండిపడ్డారు. ప్రజలకు మంచి పనులు చేస్తే వారే ఓట్లు వేస్తారని, ఏమి పనులు చేయని వారికి ఓటు అడిగే హక్కు ఎక్కడదని ఎమ్మెల్యే సండ్ర ప్రశ్నించారు. రాజకీయ అవసరం కోసం కాకుండా మానవతా దృక్పథంతో సీఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని తీసుకువచ్చారని, దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి దళితబంధు పదాన్ని ఉచ్చరించే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్కినేని అలేఖ్య, జిట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, వంగా గిరిజాపతి, మందడపు అశోక్‌కుమార్, భూక్యా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

## రామానగరం నుండి ప్రారంభించిన ప్రచారం

సత్తుపల్లి,నవంబర్ 3,ప్రభాతవార్త:

సత్తుపల్లి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయ, సహకారాలతో రూ 1000 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేశానని ప్రజల కోసం పనిచేసే ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అ భ్యర్థి, తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రజలను కోరారు. ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఈ నియోజకవర్గ పరిధిలోని సత్తుపల్లి మండలం, రామానగరం గ్రామం నుండి శుక్రవారం ఎన్నికల రథ యాత్రను ప్రారంభించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి తన ఎన్నికల ప్రచారాన్ని నియోజకవర్గంలో తొలిసారిగా రామానగరం నుండి ఎన్నికల రథ యాత్రను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వచనాలతో తాను మూడు సార్లు గెలిచి 15 సంవత్సరాలుగా మీ మధ్యనే మీ కుటుంబ సభ్యుడిగా, ఓ సామాన్య వ్యక్తిలా మీ అభివృద్ధిని కాంక్షిస్తూ పని చేశానని ఆయన అన్నారు. ఈ నాలుగున్నరేళ్ల కాలంలో నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ సహాయ, సహకారాలతో కోట్లాది రూపాయల నిధులతో మండలాల్లోని గ్రామాల్లో సీసీ రోడ్లు, బీటి రోడ్లు,



తాగునీటి సౌకర్యం, పాఠశాలల నిర్మాణాలు, పల్లె దవఖానాలు, ఎస్సీలకు, ముస్లింలకు, బీసీలకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు, తదితర ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశామని ఈసందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అన్నారు. తెలంగాణలో పదేళ్ల పరిపాలనలో దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయనటువంటి పథకాలైన రైతు బంధు, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, ఒంటరి మహిళ, వృద్ధాప్య పింఛను, దళిత బంధు తదితర ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ప్రభుత్వాన్ని వచ్చేనెల 30న జరగనున్న ఎన్నికలలో మూడవ సారి గెలిపించిన కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని, తనను నాల్గవ సారి గెలిపించి ఎమ్మెల్యేను చేయాలని



ఆయన ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించే ముందు సెంటిమెంట్ గ్రామంగా రామానగరం గ్రామాన్ని ఎ న్నుకొని ఎప్పుడూ ప్రచారాన్ని ప్రారంభిస్తామని అన్నారు. ఇందులో భాగంగా ఈ రోజు ఎన్నికల ప్రచార రథాన్ని ఈ గ్రామం నుండే ప్రారంభించారు. ఈ ప్రచార రథయాత్రకు ముందుగా గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున మేళ తాళాలతో, పూలతో ఎమ్మెల్యే అభ్యర్థి సండ్రకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలోజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ చైర్మన్ వనమావాసు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, బీఆర్ఎస్ మండల మరియు పట్టణ ప్రెసిడెంట్ యాగంటి శ్రీనివాసరావు, ఎస్‌కె. రఫీ, సర్పంచ్ వేల్పుల కళావతి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వల్లభనేని పవన్, జెడ్పిటిసి కె. రామారావు, ఆ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ..

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన డీపీవీ విద్యార్థిని

సత్తుపల్లి,నవంబర్ 3,ప్రభాతవార్త:

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 2023 వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఖమ్మం సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో జరిగిన పోటీలలో సత్తుపల్లి మండలం, బి. గంగారం సాయి స్ఫూర్తి డీపివి స్కూల్ విద్యార్థిని ఏలేటి షణ్ముక నాగ సాయి గౌరి ప్రియ అండర్ 14 విభాగంలో షార్ట్ పుట్ క్రీడలలో రజత పతకాన్ని సాధించింది. జిల్లా స్థాయిలో జరిగిన ఈ అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన గౌరి ప్రియ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ శేష సాయి తెలిపారు. విద్యార్థికి క్రీడలలో చక్కని



శిక్షణను ఇచ్చిన పీఈటీలు కె. కుమార్ స్వామి, ఏ, సత్యస్వరూపిణి, విజేత గౌరి ప్రియను సాయిస్ఫూర్తి చైర్మన్ , రాజ్య సభ సభ్యులు, డా. బండి పార్థసారథిరెడ్డి, డీపివి స్కూల్ తెలంగాణ జోన్ రీజనల్ ఆఫీసర్ వి.ఎన్ఎస్‌కె. శేషాద్రి, సాయిస్ఫూర్తి డీపివి స్కూల్ చైర్మన్ దాసరి ప్రభాకర్ రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ బండి అన్విద, సాయి స్ఫూర్తి కళాశాల డైరెక్టర్ డా. సీహెచ్. విజయ్ కుమార్‌లు విద్యార్థిని అభినందించారు.

## తొలి రోజు నామినేషన్‌లు నిల్

సత్తుపల్లి,నవంబర్ 3,ప్రభాతవార్త:

ఈనెల 30న జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఈ రోజు నుండి నామినేషన్ల స్వీకరన 3 వ తేదీ నుండి 10వ తేదీ వరకు నామినేషన్‌లు అభ్యర్థుల నుండి స్వీకరణకు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. తొలి రోజు శుక్రవారం నామినేషన్లు ఏ పార్టీ నుండి ఎన్నికల కార్యాలయానికి దరఖాస్తులు చేసుకున్న దాఖలా ల్లేవని, తొలి రోజు నామినేషన్లు నిల్‌గా అధికారులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి 9న నామినేషన్‌వేయనున్నట్లు అనుచరులు తెలిపారు.




## సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక నిఘా

### - ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి

- తహశీల్దార్ బి. రవికుమార్ వెల్లడి

తల్లాడ, నవంబర్ 03, ప్రభాతవార్త



త్వరలో జరిగే శాసనసభ ఎన్నికలకు సంబంధించి మండలంలో ఏర్పాట్లు పూర్తయ్యాయని తహశీల్దార్ బి. రవికుమార్ వెల్లడించారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండలంలో 44,549 మంది ఓటర్లు ఉండగా మండలంలో 57 పోలింగ్ బూత్‌లున్నాయని తెలిపారు. ప్రధానంగా ఎలక్షన్ ఆదేశాల మేరకు పోలింగ్ స్టేషన్లలో మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి, విద్యుత్ ఏర్పాట్లు, ర్యాంప్ ఏర్పాట్లు చేయడమైందని తెలిపారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును శాంతియుతంగా వినియోగించుకోవాలని కోరారు. మండలానికి ఐదుగురు సెక్టార్ల ఆఫీసర్లు నియమించబడ్డారని, 32 లొకేషన్లు ఉన్నాయని తహశీల్దార్ వెల్లడించారు. మండలంలోని ప్రతి పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించి, ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని, సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో ఎప్పటికప్పుడు తమతో పాటు ఉన్నతాధికారులతో నిఘా ఏర్పాటు చేయటం జరిగిందని, అలాగే బెల్టుషాప్‌ల నిర్వాహకులపై కూడా బైండోవర్ కేసులు నమోదు చేయటం జరిగిందని, బైండోవర్ కేసులు నమోదైన వారు అత్యుత్సాహంతో బెల్టుషాప్‌ల్లో మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలుంటాయని తహశీల్దార్ రవికుమార్ హెచ్చరించారు.

## ఉమ్మడి జిల్లా బాలికల ఖో ఖో జట్ల ఎంపికలు

కల్లూరు, నవంబర్ 03, ప్రభాతవార్త

ఉమ్మడి ఖమ్మం జిల్లా బాలికల ఖో ఖో జట్ల ఎంపికలు ఈ నెల 5వ తేది ఆదివారం కల్లూరులోని క్రీడా మైదానంలో నిర్వహించడం జరుగుతుందని సెలక్షన్ కన్వీనర్ పత్తిపాటి నివేదిత ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, వ్యాయామ ఉపాధ్యాయులు వీరరాఘవయ్యలు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఆదివారం ఉదయం గం. 9.00లకు హాజరు కావాలని, క్రీడా నైపుణ్యం కలిగిన వారిని నవంబర్ 15, 16, 17 తేదీలలో జరిగే 33వ రాష్ట్ర పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని, వారి వయస్సు 2009 డిసెంబర్ తరువాత జన్మించి ఉండాలని, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీహరి, నరసయ్య, రాధాకృష్ణ, బాలికల ఇంఛార్జి కవిత, రమాదేవి, విజయ్‌కుమార్, త్రివేణి, రజితలు విలేకర్లకు తెలిపారు.

## మండలంలో పోలీస్‌ల ఫ్లాగ్ మార్చ్



కల్లూరు, నవంబర్ 03, ప్రభాతవార్త

ఖమ్మం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు అడిషనల్ డిసిపి సూచనలతో, కల్లూరు ఏసిపి ఆధ్వర్యంలో మండల పరిధిలోని చెన్నూర్లు, వెన్నవల్లి, చిన్నకోరుకొండి తదితర గ్రామాలలో శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి సిఐ, సత్తుపల్లి ఐటిపి, కల్లూరు, వేంసూరు, వియం. బంజర్ ఎస్సైలు, సిఆర్‌పిఎఫ్ అధికారి రాజు, సిఆర్‌పిఎఫ్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దర్గాను సందర్శించిన రాగమయి

కల్లూరు, నవంబర్ 03, ప్రభాతవార్త



పుల్లయ్య బంజర్ రోడ్‌లో గల హుస్సేన్‌షా వలీ దర్గాను శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, జాతీయ బిసి సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 35 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక

## -నేను మీ మనిషిని, బయట వాళ్ళు చెప్పే మాటలు నమ్మవద్దు- అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీనే:కందాళ

*నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:*
నేను మీ మనిషిని, బయట వాళ్ళు వచ్చి ఏదో చేస్తామని చెప్పే మాటలు నమ్మవద్దని, రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీయేనని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. గిరిజన, బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్దే తన ఆశయం, ధ్యేయమని ఆయన చెప్పారు. శుక్రవారం కొత్తకొత్తూరు, తిరుమలాపురం, అజయ్‌తండా, రాజారామ్‌పేట, మూటాపురం, కట్టుకొమ్ముతండా, శంరగిరితండా,



రాజేశ్వరపురం గ్రామాలలో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామాలలో డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, పూలమాలలతో బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డికి ప్రజలు, మహిళలు ఘన సా ్వగతం పలికారు. తొలుత నేలకొండపల్లిలోని బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయం నందు బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి సమక్షంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 35 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్‌లో చేరిన వారందరికి ఆయన గులాబి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన



ఎన్నికల ప్రచార సభలలో బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ ఇరవై నాలుగు గంటలు పేదల గురించి ఆలోచించే మంచి మనస్సు ఉన్న ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కిందని ఆయన చెప్పారు. పేద విద్యార్థులు అందరూ బాగా చదువుకునేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలుగా తీర్చిదిద్దారని ఆయన చెప్పారు. రానున్న అయిదేళ్ళలో మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రజలు అందరూ నిండు మనస్సుతో కేసిఆర్‌ను, తనను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్‌ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, మండల రైతుబంధు కన్వీనర్ శాఖమూరి సతీష్, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, మంగాపురంతండా,
తిరుమలాపురం, అజయ్‌తండా, రాజారామ్‌పేట గ్రామాల సర్పంచ్‌లు భూక్య సుధాకర్, భూక్య సీతమ్మ, బాణోత్ పార్వతి,



కుండా ధనలక్ష్మీ, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు
రవి, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, కమదనపు ప్రవీణ్, నంబూరి సత్యనారాయణ, నల్లాని మల్లిఖార్జునరావు, కుండా శ్రీనివాసరావు, ఎస్‌కే.హుస్సేన్, బాణోత్ శంకర్, భూక్య వెంకటేశ్వరరావు, లింగం యలమంద, పగిడికత్తుల రాంబాబు, సామాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు సిపిఎం అభ్యర్థి నామినేషన్‌కు పెద్ద ఎత్తున కదలిరండి

*తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న జరగునున్న అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ సుమారు 27 స్థానాల్లో పోటీ చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రకటించారు తీని సందర్భంగా పాలేరు నియోజకవర్గంలో నవంబర్ 9 వ తీరీఖున పార్టీ అభ్యర్థి నామినేషన్ ఉన్న సందర్భంగా కార్యకర్తలు పార్టీ నాయకులు సానుభూతిపరులు పెద్ద ఎత్తున కదిలి రావాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అన్నారు మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో పద్మనాభుల పుల్లయ్య భవనంలో జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో గ్రామ శాఖ కార్యదర్శి పప్పులు ఉపేందర్ అధ్యక్షతనలో కొమ్ము శ్రీను



మాట్లాడుతూ అనునిత్యం పేద ప్రజల కోసం పోరాడేది సిపిఎం పార్టీ అని తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కమ్యూనిస్టు అభ్యర్థులను ఆశీర్వదించాలని కమ్యూనిస్టులే పేదవారి సంక్షేమాన్ని కోరుకుంటారని అన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు అవకాశ రాజకీయాల కోసం కోట్లాది రూపాయలను ప్రజలకు ఎరవేసి ఓట్లు దండుకునేందుకు కుట్ర పన్నుతున్నారని దీని ద్వారా ప్రజాస్వామ్యానికి భంగం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు పాలేరు నియోజకవర్గంలో అనునిత్యం ప్రజా సమస్యలను చూపిస్తూ ఎన్నో ఉద్యమాలు చేపట్టాలని పాలేరులో సిపిఎం పార్టీ అభ్యర్థిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ క్యాక్రమంలో సిపిఎం మండల నాయకులు పద్మనాభుల సుధాకర్ నాగటి సురేష్ దొండేటి నిర్మలరావు మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి రామన బోయిన రవి పిట్టల పాపారావు చామకూరి అంజయ్య ఉపేందర్ గుడివాడ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## టేకుల తండా పాఠశాలను సందర్శించిన ఏటిడివో

*కామేపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:*
టేకుల తండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలను ఏటిడివో జహీరుద్దీన్ శుక్రవారం సందర్శించారు. పాఠశాల ఆవరణం లో చెట్లను, మొక్కలను వ రి శీ లిం చా రు . వి ద్యా ర్థి ని విద్యార్థులను సబ్జెక్టులలో



సామర్థ్యాల ను ప్రశ్నించి సమాధానాలను రాబట్టారు.వారి ప్రతిభను ప్రశంసించారు.మూత్రశాలలను కూడా పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయులకు క్లీన్ అండ్ గ్రీన్ పై పలు సలహాలు, సూచనలు చేశారు.విద్యార్థులకు ప్లేవే మెథడ్ లో విద్యాబోధన చేయాలని కోరారు.పాఠశాల రికార్డులను పరిశీలించారు.విద్యార్థులతో కలిసి వారితో మమేకమై ఆటలు ఆడారు.పాటలు పాడించారు.ఉల్లాసంగా ఆహ్లాదంగా పిల్లలు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని ఆనందంను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాలోతు రాజా నాయక్, సహోపాధ్యాయులు సపావట్ కిషన్ నాయక్, అంగన్వాడి సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమం: పద్మావతి

*మోతె, నవంబర్ 3, ప్రభాతవార్త:*
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మామిళ్లగూడెంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు మెచ్చి మోతె, మామిల్లగూడెం, రాంపురం తండా గ్రామాల నుంచి 100 కుటుంబాల వారు వివిధ పార్టీల నుంచి మాజీ ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేస్తుందని, బారాస నాయకులు చెప్పే మాటలు ఎవరు నమ్మోద్దని ఆమె తెలిపారు. బారాస నాయకులు పథకాల పేరు చెప్పి అవినీతికి పాల్పడ్డారని, వారిని ఇంటికి పారద్రోలే సమయం వచ్చిందని ఆమె అన్నారు. వివిధ పార్టీల నుంచి వచ్చిన కార్యకర్తలను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పాని ఆశ శ్రీకాంత్‌రెడ్డి, జెడ్‌పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, మండల పార్టీ అద్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, గ్రామసర్పంచ్ చెరుకుపల్లి యల్లయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ మైనంపాటి గురువారెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## 70 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక



*నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:*
పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి సమక్షంలో శుక్రవారం కొత్తకొత్తూరు గ్రామం నందు వివిద రైస్ మిల్లులకు చెందిన 70మంది హమాలీ కార్మికులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారందరికి ఆయన కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ అసంఘటితరంగంలోని కార్మికులకు న్యాయం చేసే సత్తా కాంగ్రేస్ పార్టీకే ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తకొత్తూరు గ్రామ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, చెరువు స్వర్ణ, వెన్నపూసల సీతారాములు, మైసా శంకర్, నిమ్మగడ్డ నగేష్, కడియాల నరేష్, కోనేరు కిశోర్, మామిడి వెంకన్న, ముక్కాల రామకృష్ణ, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల ఎస్ఎఫ్ఐ కార్యవర్గం ఎన్నిక



*నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:*
నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ అధ్యక్ష,కార్యదర్శులుగా గణేష్, పవన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం నేలకొండపల్లి గ్రామం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎస్ఎఫ్ఐ కళాశాల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ గర్ల్స్ కన్వీనర్‌గా ప్రసన్నతో పాటు మరొక 21మందిని కార్యవర్గంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బోడ వెంకట్, ఇరుకు శ్రీను, గణేష్, మొలాన్, నాగరాజు, మహేష్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపాలెంలో పోలీస్‌ల ఫ్లాగ్ మార్చ్

*మఠంపల్లి నవంబర్ 3 ప్రభాతవార్త*
మండలంలోని సమస్యాత్మక గ్రామమైన రఘునాథపాలెం గ్రామంలో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని పోలీసుల ఆధ్వర్యంలో గ్రామంలో ఫ్లాగ్ మార్ ్చ నిర్వహించారు. ఎన్నికలపై ప్రజలకు అవకాహన కోసం గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో డిఎస్పీ ప్రకాశ్, సిఐ రామలింగారెడ్డి, మఠంపల్లి ఎస్ఐ బాలకృష్ణ, పలువురు ఎస్ఐలు, పోలీస్ సిబ ్బంది పాల్గొన్నారు.

## మఠంపల్లి ఎస్ఐపై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు

*మఠంపల్లి నవంబర్ 3 ప్రభాతవార్త*
మఠంపల్లి ఎస్ఐ బాలకృష్ణ అధికార పార్టీకి సపోర్ట్ చేస్తునా ్నడని శు క్రవారం మఠంపల్లి, చౌటపల్లి గ్రామాలకు చెందిన పలువురు మహిళలు, గ్రామస్థులు మఠంపల్లి ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిరా ్యదు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఐ అధికార పార్టీకి ఓటు వేయాలని లేకుంటే తమపై కేసులు వేస్తామని బెదిరిస్తున్నాడని ఆయనపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హుజూర్‌నగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్‌రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన కలెక్టర్

**- సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్**

**- 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ**

**- విలేఖరుల సమావేశంలో కలెక్టర్ ప్రియాంక ఆల**



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 3 - ప్రభాతవార్త:**

శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్‌ను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక ఆల విడుదల చేశారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాల యం సమావేశ మందిరంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై ఎస్పీ డాక్టర్ వినీత్‌తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లు వేసేందుకు ఐదు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు సమయం కేటాయించినట్లు చెప్పారు. 5వ తేదీ ప్రభుత్వ సెలవు కావడంతో నామినేషన్లు వేసేందుకు అవకాశం లేదని అన్నారు. కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం, అశ్వారావుపేట తహసీల్దార్ కార్యాలయం, ఇల్లెందు తహసీల్దార్ కార్యాలయంలో, మణు గూరు తహసీల్దార్ కార్యాలయం, భద్రాచలం ఆర్డీవో కార్యాలయాల్లో నామినేషన్లు స్వీకరించనున్నట్లు చెప్పారు. రిటర్నింగ్ అధికారి కార్యాల యానికి వంద మీటర్ల దూరం వరకు ఎవరికీ అనుమతి లేదని, నామినేషన్ వేసేందుకు ఐదుగు రికి, మూడు వాహనాలకు మాత్రమే అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ నెల 1నవ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 13వ తేదీన పరిశీలన, తుది జాబితా 15వ తేదీ వరకు ఉపసంహరణ అవకాశం ఉన్నట్లు చెప్పారు. ఈ నెల 30వ తేదీన పోలింగ్, డిసెంబర్3వ తేదీన ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉంటుందని అన్నారు. జిల్లాకు ఇదనదరు ఎక్స్పెండెంచర్ అధికారులుగా గిరీష్ కుమార్, సతీస్ చంద్రలను ఎన్నికల సంఘం నియమించినందని అన్నారు. జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పోలింగ్ జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 9,45,094 మంది ఓటర్లు ఉన్నా రని, వారిలో 4,61,315 మంది పురు షులు, 4,83,741 మంది మహిళలు, 38 మంది ట్రాన్స్‌జెండర్లు, 43 మంది ఎన్ఆర్ఐ ఓటర్లు, 731 మంది సర్వీస్ ఓటర్లు, 14,930 మంది దివ్యాంగులు, 22,096 మది యువ ఓటర్లు, 80 సంవత్సరాలు పైబడిన వారు 13,082 మంది ఉన్నట్లు చెప్పారు.

పోలింగ్ ప్రక్రియలో భాగస్వాములయ్యేందుకు 1095 మంది పీవోలను, 1095 మంది ఏపీవోలను, 1095 మంది ఓపీవోలను, రిజర్వులో 908 మంది మొ త్తం 5288 జాబితా సిద్దం చేసినట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ... ఇప్పటి వరకు రూ.2,54,61,291 నగదు, 32,417 లీటర్ల మద్యం, 2059 కేజీల డ్రగ్స్, 2635 గ్రాముల వెండి, ఫ్రీ బీస్ సీజెడ్ ఐటమ్స్ 5534 మొత్తం రూ.4,81,70,963 విలువగలవి సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డీపీఆర్వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల భవనం ఏర్పాటు

**- ప్రతినిధుల విన్నపానికి సానుకూలత**

**- కలెక్టర్ చొరవతో మరమ్మతులు**

**- భవనాన్ని ప్రారంభించిన కలెక్టర్ గౌతమ్**

**ప్రభాతవార్త ఖమ్మం, నవంబర్ 3 :**





ఖమ్మం నగరంలోని నూతనంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం తమకు ప్రత్యేకభవనం కావాలని ప్రతినిధుల విన్నపానికి సానుకూలత వ్యక్తం కావడంతో ఎట్టకేలకు భవనం వారి ఆధీనంలోకి వెళ్ళింది. తెదెపా కార్యాలయం న్ వీ ు ల్ ం ల ో ఉన్నటువంటి ర.భ.శాఖ క్వార్టర్ ను కలెక్టర్ విపి గౌతమ్ ఇటీవల కేటాయించారు. దీంతో చొరవ తీసుకున్న సంఘం నాయకులు అట్టి భవనానికి మరమ్మత్తులు పూర్తి చేసి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు తెలంగాణ గెజిటెడ్ అధికారుల భవనం ఏర్పాటు ఆవశ్యకతను పరిశీలించిన కలెక్టర్ లాంచనంగా ప్రారంభించి వారు వినియోగించుకొనే విధంగా వెసులుబాటు కల్పించారు. కలెక్టర్ సాహసోపేత నిర్ణయం తీసుకోవడం వల్లే తమకు ఈ భవనం అందుబాటులోకి వచ్చిందని తెలంగాణ గెజిటెడ్ అధికారుల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, కస్తాల సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ,జిల్లా ప్రచార కార్యదర్శి, సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ కమీషనర్ వల్లోజు శ్రీనివాసరావు ఉద్యోగసంఘం ప్రతినిధులు పద్మ, ఉషశ్రీ, మంజుల, కృష్ణకుమారి, గణేష్, కాజామియా, రమేష్, శేషుప్రసాద్ , నయింపాషా, శారద, పద్మలత, సంజయ్, హరీష్, వెంకటపుల్లయ్య, దస్రు, కొత్తరాజు, సర్వేష్, విజయేందర్, శ్రీనివాస్, సాధిక్, శంకర్, రామకృష్ణ, వెంకన్న, శ్రీనివాస్‌రావు, నవీన్, సురేష్, విజయ్, మల్లయ్య, షాహిన్, విక్రం, పద్మ, వేణు, ఉపేంద్ర, సాంబన్న, నాగమణి, నరేష్, అరుణ, రాములు, సుధాకర్, వీరభద్రం, కృష్ణార్జున, మల్లయ్య తిరుపతి, వెంకటపతిరాజు, కోటేశ్వరరావు, సలీం, బిక్కు, కోడె లింగయ్య, రమణ,సలీం, నాజర్, కోటయ్య,మహ్మద్ ఆలీ, ప్రవీణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల విధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**- ఎలక్షన్ ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ అజయ్ లాల్ చంద్ సోనేజీ**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 03:**

ఎన్నికల విధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎలక్షన్ ఎక్స్ పెండిచర్ అబ్జర్వర్ అజయ్ లాల్ చంద్ సోనేజీ అన్నారు. ఆయన శుక్రవారం పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్‌తో కలిసి మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో పినపాక నియోజకవర్గం-110(ఎస్టీ)లో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అన్ని టీముల అధికారులతో ఎక్స్ పెండిచర్‌పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎక్స్ పెండిచర్ అన్ని టీములు వారు విధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో పినపాక నోడల్ ఆఫీసర్, మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు, ఏఆర్వో రాఘవరెడ్డి, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల్లో మాయమాటలు చెప్పే వారిని తిప్పికొట్టండి



**-రాష్ట్రాన్ని గొప్పగా అభివృద్ధి చేసి అద్భుతమైన మేనిఫెస్టో ప్రకటించిన కేసీఆర్**

**-ఆయనే శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుందాం**

**-విలేఖరుల సమావేశంలో ఎంపీలు వద్దిరాజు, నామా**

**కొత్తగూడెం, నవంబర్ 3 - ప్రభాతవార్త:**

ఎన్నికల సమయంలో మాయమాటలతో మభ్యపెట్టే వారిని తిప్పికొట్టాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో ఎంపీ నామా నాగేశ్వరరావుతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని గొప్పగా అభివృద్ధి చేసి అద్భుతమైన మేనిఫెస్టో ప్రకటించిన కేసీఆర్ శాశ్వత ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుందామని అన్నారు. ఈ నెల 5వ తేదీన కొత్తగూడెం విచ్చేస్తున్న మహానేత కేసీఆర్‌కు అపూర్వ స్వాగతం పలుకుదామని, ప్రజా ఆశీర్వాద సభను విజయవందం చేద్దామని అన్నారు. ఇతర పార్టీల నాయకులు ఎన్నికల సమయంలో వచ్చి తమ అదృష్టాన్ని పరీక్షించుకొని నియోజకవర్గం ముఖం చూడకుండా హైదరా బాద్ నగరానికే పరిమితమవుతారని అన్నా రు. అందుకు భిన్నంగా తమ పార్టీ ఎమ్మె ల్యేలు, అభ్యర్థులు ప్రతినిత్యం ప్రజల మధ్య నే ఉంటారని అన్నారు. గులాబీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, స్థానికులు, చుట్టుపక్కల ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి దిగ్విజయం చేయాల్సి ందిగా కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కోనేరు సత్యనా రాయణ, ఉప్పల వెంకటరమణ పాల్గొన్నారు.



## ఎన్నికల విధివిధానాలపై సమీక్షా సమావేశం

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం రిటర్నింగ్ ఆఫీసర్ -119 (ఎస్టీ) అసెంబ్లీ నియోజకవర్గంపై రెవెన్యూ డివిన్ ఆఫీసర్ భద్రాచలం అధ్యక్షతన సబ్ కలెక్టర్ కార్యాలయంలో భద్రాచలం నియోజకవర్గం పరిధిలో ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్విలెన్స్ టీం, వీడియో సర్విలెన్స్ టీయం ఎక్స్‌పెన్‌డింగ్, వీడియో వీవింగ్ టీంలకు ఎస్‌పెడ్స్ లిచెర్ అబ్సర్స్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రానున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికల గురించి ఎక్స్‌పెన్‌డేచర్ సంబంధించిన విషయాలు, అదేవిధంగా ఎన్నికల నియామవళి అనుసరించి మద్యం, డబ్బు, ఇతరత్రా మొదలగ వాటిని తీసుకోవాల్సి న చర్యలు గురించి ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు అనే విషయంపై సమావేశం నిర్వహించారు.పోలీసులతో శాంతి భద్రతలు గురించి టౌన్ భద్రాచలంతో చర్చించారు.

## జర్పుల దీక్షిత్‌ను అభినందించిన ఎస్పీ

**కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 3 - ప్రభాతవార్త:**



వరంగల్‌లో జరిగిన సౌత్ జోన్ జాతీయ పోటీల్లో రెండు రజత పతకాలు సాధించిన జర్పుల దీక్షిత్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు తమిళనాడు కోయంబత్తూర్‌లో జరిగే 38వ నేషనల్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌సిప్‌కి ఎంపికైనందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ఐ (ఎంటీవో) ఒర్సు సుధాకర్‌రావు, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, కోచ్ మల్లికార్జున్‌రావు, సుష్మాభాయ్, వంశీ కృష్ణ, మాన్విత పాల్గొన్నారు.